# భూనిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేను తరిమి కొడతాం..!
- ఏం ఉద్ధరించారని కలెక్టర్ కేకలు కట్ చేశారో?
- ఎమ్మెల్యేకు వత్తాసు పల్కితే మూల్యం చెల్లించక తప్పదు
- అఖిల పక్ష ధర్నాలో నేతల ధ్వజం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఉయ్యాల వాడ వద్ద నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన స్థలం భూనిర్వాసితులకు న్యాయం జరిగేదాకా కల్సి కట్టుగా పోరాటం కొనసాగిస్తామని అఖిల పక్షం నేతలు స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాల భవన నిర్మాణం కోసం భూసేకరణలో జరిగిన అవకతవకలు దళిత రైతులతో సంతకాలు పెట్టించుకుని సరియైన పరిహారం అందకుండా చేసిన విషయంలో ఇందుకు భాధ్యులైన టిఆర్ఎస్ దళారీ నేతలు ,ఎమ్మెల్యేను వీరికి వత్తాసు పల్కుతూ చట్ట విరుద్దంగా వ్యవహరించిన అధికారులను వదిలి పెట్టే సమస్యేలేదని వీరందరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని అఖిల పక్ష నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలో అన్ని రాజకీయ కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అచల పక్షం ఆద్వర్యంలో భూనిర్వాసితులతో కల్సి నాగర్‌కర్నూల్ కలెక్టర్‌కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించారు. ముందు గాంధీ పార్క్‌నుండి బయలు దేరి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నేతలు మాటాడ్లడుతూ మెడికల్ కళాశాల భూనిర్వాసితులను మోసం చేసి సంతకాలు తీసుకున్నారని, వారికి సరైన పరిహారం లభించలేదని భవన నిర్మాణం పోగా మిగిలిన భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులను పోలీసులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నిర్వాసితుల పట్లవారికి న్యాయం చేయాలంటూ చర్చలకు వెల్లిన అచల పక్ష నేతల పట్ల నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్, ఆర్డీఓలు అవమాన కరంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే ప్రజా సేవకోసం తనకు ఓట్లువేసారన్న భావనతో కాకుండా ఎక్కడ ఏపనిచేస్తే ఎంతలాభం వస్తుందన్న వ్యాపార ధోరణితో కమీషన్లకోసం పనిచేస్తున్నారని అచల పక్ష నేతలు ఆరోపించారు. ప్రజలు తిరగ బడితే పక్కదేశంలో ప్రధానులే పారిపోయారని ఈ ఎమ్మెల్యే ఎంత అని ఆ కాలం త్వరంలోనే వస్తుందని హెచ్చరించారు. అసైన్డ్ భూములకు కూడా పట్టా భూములకు ఇచ్చినట్టే పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని 2013జిఓ మేరకు భూసేకరణ జరగాలని అన్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేకు చదువురాకపోతే ఎవరితోనైనా చట్టం గురించి చదివి తెల్సుకోవాలని ఎద్దేవా చేశారు. నల్లమట్టి దోపిడీతో కోట్లు కొల్లగొట్టిన ఎమ్మెల్యేకు భూసేకరణ ఇతర అంశాలలో కలెక్టర్ వంత పాడుతున్నారని అచల పక్ష నేతలు ఆరోపించారు. ఉయ్యాల వాడ భూనిర్వాసితుల అంశంలో జాతీయ ఎస్సీకమీషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఎస్సీ కమీషన్ ముందు దోషిగా తలదించుకుని నిలబడతారో చట్టప్రకారం సగౌరవంగా తలెత్తుకుని విధులు నిర్వహిస్తారో రెవిన్యూ పోలీస్ అధికారులు తేల్చుకోవాలన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్నామంటూ కలెక్టర్ కేకులు కట్ చేసుకోవడం హాస్యాస్పదమని ఆయన ఏం ఉద్దరించారని సంబరాలు చేసుకున్నారంటూ ప్రశ్నించారు. పట్టణసమీపంలోని దళితులకు అన్యాయం జరిగిందంటూ ఆందోళన చేస్తుంటే కనీసం వెల్లి విచారించేందుకు సైతం తీరికలేకుండా కలెక్టర్ పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. అక్రమాలలోఎమ్మెల్యేకు వత్తాసు పల్కితే కలెక్టర్ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కూడా నేతలు హెచ్చరించారు. కళ్ల ముందు దళితులకుఅన్యాయం చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని దళిత జిల్లా పరిషత్ చైర్మన్ ,ఎంపి, ఎమ్మెల్సీ ,ప్రభుత్వవిప్‌లు సమర్ధించడం సిగ్గుచేటన్నారు. వెంటనే వారుతమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మనూచౌదరికి వినతి పత్రం ఇచ్చారు. అచల పక్ష ధర్నాలో కాంగ్రెస్ ,బిజెపి, బిఎస్పీ సిపిఎం, తోపాటు వివిధ రాజకీయపార్టీలు కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అఖిల పక్షం నేతలు



అదనపు కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం



నాగర్‌కర్నూల్‌లో అఖిల పక్ష నాయకుల ర్యాలీ



# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## దివంగత వైఎస్ఆర్ సేవలు మరువలేనివి

- డిసిసి అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉమ్మడి జిల్లాకు అందించిన సేవలు మరువలేనివని డిసిసి అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్థంతి నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కొత్వాల్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన హయాంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఇప్పటికి కొనసాగుతున్నాయని అన్నారు. జిల్లాలో భారీ సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్‌గౌడ్, టిపిసిసి కార్యదర్శి ప్రదీప్‌గౌడ్, సీనియర్ నాయకుడు బంగ్లా రవి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనిత, మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, నాయకులు సిరాజ్ ఖాద్రి, సాయిబాబా, ఫకీర్ అహ్మద్, కంచిమి లక్ష్మణ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, రాములు యాదవ్, అబ్దుల్ హక్, సుభాష్, రాంరెడ్డి, ఖాదర్, వెంకటలక్ష్మి, సహజ, సుజాత పాల్గొన్నారు.



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్థంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రజల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- ఆసరా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మాట్లాడుతున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**ధరూర్ సెప్టెంబర్2 ప్రభాతవార్త:** ధరూర్ మండల కేంద్రంలో హైస్కూల్ ఎదురుగా బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కొత్త ఆసరా పెన్షన్ పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల శాసనసభ్యులు శ్రీబండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జెడ్పి చైర్మన్ సరిత, రాష్ట్ర వినియోగదారులు ఫోరం చైర్మన్, గట్టు తిమ్మప్ప గార్లు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ గారు 57 సంవత్సరాలు నిండిన వారికి రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా పది లక్షల పింఛన్లు మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా ధరూర్ మండలానికి సంబంధించిన 1509 మంది అర్హులైన లబ్దిదారులకు నూతన ఆసరా పెన్షన్ కార్డులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో ఏ ప్రభుత్వాలు కూడా చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ గారి నాయకత్వంలో అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఎలాంటి మద్యవర్తి లేకుండా నేరుగా ప్రజలకు లబ్ది పొందే విధంగా కృషి చేయడం జరుగుతుంది. గత పాలించిన ప్రభుత్వాల టిడిపి హయంలో రూ50 పెన్షన్ , కాంగ్రెస్ హయంలో రూ200 ఉండేవని పింఛన్లు కానీ తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ గారి 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ 2016 రూపాయలు అందిస్తాం. కొత్తగా పెన్షన్ రావాలంటే మరొకరి చావు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి, స్వయం పాలనలో అర్హులైన అందరికి ఆసరా పింఛన్లు ఇవ్వాలని సిఎం కేసిఆర్ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సీఎం కేసిఆర్ గారి ఆసరా పింఛన్లు పాటు ఒంటరి మహిళ, వితంతువు, చేనేత, గీత కార్మికులు, కొత్తగా డయాలసిస్ పేషెంట్లకు కూడా 2016 రుపాయలు ఆసరా పింఛన్లు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ గారు దేశంలో కేసిఆర్ కిట్ -అమ్మ వడి సాయం చేస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం కోసం 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నాం. సాగు పెట్టుబడి కోసం రైతుబంధు నిస్తున్నాం. రైతు మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం రైతు బీమా ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి పథకాలు యోగి యోడి పాలించి ప్రాంతాలలో ఎక్కడా లేవు అని పేర్కొన్నారు. గతంలో ఎరువుల కోసం రైతున్నలు లాఠీ దెబ్బలు తిన్న పరిస్థితులు కానీ స్వయం పాలనలో రైతున్నలకు ఎరువుల సమస్య లేకుండా పోయింది. రైతులు పండించిన ధాన్యం కొలుగోలు కోసం ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. సీఎం కేసిఆర్ అంటే నాయకుడిని భవిష్యత్తులో మన మందరం మరొక్కసారి ఆశీర్వదించి కేసిఆర్ గారిని గెలిపించాలని అప్పుడే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నజూమన్నీసాబేగం, జెడ్పిటిసి పద్మ వెంటేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబూ రామన్ గౌడ్, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు రఘువర్ధన్‌రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు ఈశ్వరయ్య, స్థానిక సర్పంచు పద్మ, మండల పార్టీ అధ్యక్షులు డి.ఆర్ విజయ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిపిసిలు, సింగల్ విండో డైరెక్టర్స్, తెరాస పార్టీ నాయకులు రమేశ్ నాయుడు , జాకీర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, రంగస్వామి, శ్రీరాములు, వెంకటేశ్, శ్రీను, అబ్రహం, మండలం యూత్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, యువ నాయకులు జాంపల్లి భరత్ రెడ్డి, సంజీవ్, కృష్ణ రెడ్డి, షాకీర్, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదతరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ఆసరా పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**భూత్పూర్, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** యాభయ్యేడేళ్లు నిండిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రభుత్వం తరఫున మంజూరు చేసిన ఆసరా పెన్షన్లను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం తన స్వగ్రామం అన్నాసాగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ వైపు నడిపించేందుకు కృషిచేస్తున్నారని అన్నారు. రైతు బంధు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, బీపీఎల్ తెల్లరేషన్‌కార్డులు కలిగిన నిరుపేద కుటుంబ పెళ్లికాని హిందూ, ముస్లిం యువతులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పేరిట పెళ్లిళ్లకు ప్రభుత్వం తరఫున రూ.1,1,116లను ఉచితంగా అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల్ని ఆదుకునేందుకు సీఎం బహుత్తర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. దేశంలో మరెక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తు అందరికి ఆదర్శప్రాయుడుగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, జిల్లా మత స్యసహకార సంఘం ఇంచార్జి పర్సన్ మనెమోని సత్యనారాయణతో పాటు నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, రాముారాథోడ్, సత్తూరు అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

- ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రాథమి ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు
- తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి, రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులు అదనపు కలెక్టర్లు, స్లీప్ నోడల్ అధికారులు, డీపీఆర్ఓ లు, ఈ డిస్టికన మేనేజర్లతో ఆధార్ లింకేజీ, స్వీప్ కార్యాచరణ ప్రణాళిక, 18 సంవత్సరాలు పైబడిన అర్హులైన ఓటర్ల నమోదు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ 2004 జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు జన్మించిన పిల్లల వివరాలను, స్థానిక పంచాయితీలు, మున్సిపాలిటీల నుండి సేకరించి వారిని ఓటరుగా నమోదు చేయ డంతో పాటు గత సంవత్సరం కాలంలో మరణించిన వారి వివరాలను కూడా సేకరించాలని సూచించారు. పంచాయితీలు, మున్సిపాలిటీల నుండి వచ్చిన జాబితాను బూత్ స్థాయి అధికారుల పరిధి నిర్దేశించి బాధ్యతలు అప్పగించాలని, నూతన ఓటరు నమోదు, మరణించిన వారిని తొలగించే ప్రక్రియ చేపట్టాలని ఆయన ఆదేశించారు. సెప్టెంబర్ 5నుంచి 9 వరకు జిల్లాలో ఉన్న స్వశక్తి మహిళా సంఘాల బూత్ లెవెల్ స్థాయి అధికారులతో ఆధార్ లింకేజీ మొదలగు అంశాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఉన్న ప్రతి పోలింగ్ బూత్ పోలింగ్ బూత్ కవర్ అయ్యేలా స్వశక్తి సంఘాల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు పీడీ డీఆర్‌డీఓ, డీఆర్‌డీఏ బూత్ లెవల్ అధజకారులతో ఇంటింటి సర్వే నిర్వహించి జిల్లాలో ఉన్న గర్భవతులు బాలింతలను ఓటరు జాబితాలో నమోదు చేయడంలో శ్రద్ధ వహించాలని ఇందుకు గాను అంగన్వాడీ టాచర్లను సహాయకులును వినియోగించుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న కళాశాలల నుంచి విద్యార్థుల్లో అంబాజిటర్ లను ఏర్పాటు చేసి వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో చదువుతున్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. సెప్టెంబర్ 19 నుంచి 24 వరకు జిల్లాలో ఉన్న ప్రాథమిక ఏరియా ఆసుపత్రులలో ఓటరు నమోదు ఆధార్ లింకేజ్ పై కార్యక్రమాలు చేపట్టాలని జిల్లాలో ఉన్న వ్యాపారులతో చర్చించి వారి సంస్థలలో పని చేస్తున్న వారందరికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల జాబితా సదరమ్ క్యాంప్ నుంచి సేకరించి వారి వివరాలను ఓటరు జాబితాలో నమోదు చేయాలని ఓటరు ప్రాముఖ్యత వివరిస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషా, అదనపుకలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, రెవెన్యూ డి.వేణుగోపాల్, డిఆర్‌డీఓ నరసింహులు, డీఈఓ రవీందర్, డీడబ్ల్యూఓ పుష్పలత, డీపీఆర్ఓ రషీద్, ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్, ఎలక్షన్ సూపరిండెంట్ రమేష్‌రెడ్డి, తహసిల్దార్లు, డిప్యూటి తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా జిల్లా అధికారులతో మాట్లాడుతూ స్వశక్తి మహిళా సంఘాలతో సమావేశాలను ప్రణాళికబద్ధంగా నిర్వహించి ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆమె సూచించారు.



వీసీలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

## ప్రతి ఒక్కరికి ఓటు హక్కులను కల్పించాలి

**గద్వాల సెప్టెంబర్2 ప్రభాతవార్త:** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఓటరు నమోదుకు తప్పని సరిగా ఆధార్ లింక్ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా అధికారులు మరియు జిల్లా కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. 2004 జనవరి ఒకటి నుండి 2004 డిసెంబర్ 31 వరకు జన్మించిన పిల్లల వివరాలను స్థానిక వరాని నూతన ఓటరుగా నమోదు చేయాలని అదేవిధంగా గత సంవత్సరం కాలంలో మరిణించిన వారి వివరాలను పంచాయితీ మున్సిపాలిటి నుండి సేకరించాలని సూచించారు. పంచాయితీలు మున్సిపాలిటిల నుండివచ్చిన జాబి తాను బూత్ స్థాయి అధికారుల పరిధి నిర్ధేశించి బాధ్యతలు అప్పగించాలని నూతన ఓటరు నమోదు మరణించిన వారి పేర్ల తొలగించే ప్రక్రియ చేపట్టాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న స్వయం సహాయక మహిళ సంఘాలతో బూత్ లెవెల్ స్థాయి అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని సెప్టెంబర్5 నుండి 9 వరకు సదరు సమావేశాలు ప్రారంభించాలని సూచించారు. జిల్లాలో ఉన్న ప్రతి బూత్ కవర్ అయ్యేలా స్వయం సహాయక మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సెప్టెంబర్ 11 నుంచి సెప్టెంబర్ 16 వరకు జిల్లాలో ఉన్న గర్భవతులు, బాలింతలను ఓటరు జాబితాలో నమోదు చేయడం పై శ్రద్ధ వహించాలని ఇందుకుగాను అంగన్‌వాడి టీచర్లును సహాయకులను వినియోగించుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న కళాశాల నుంచి విద్యార్థుల్లో అంబాసిడర్‌లను ఏర్పాటు చేసి వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని విద్యా సంస్థలో చదువుతున్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరుగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. సెప్టెంబర్ 19 నుంచి సెప్టెంబర్ 24వరకు జిల్లాలోఉన్న ఆసుపత్రులలోఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలని జిల్లాలో ఉన్న వ్యాపారులతో చర్చించి వారి సంస్థలో పని చేస్తున్న వారందరికి ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల జాబితా సదరం క్యాంపు నుంచి సేకరించి వారి వివరాలను ఓటరు జాబితాలో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఓటరు ప్రాముఖ్యత వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లా అధికారులతో మాట్లాడుతూ స్వయం సహాయక మహిళ సంఘాలతో సమావేశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి జిల్లాలోని విద్యా సంస్థలో చదువుతున్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ జిల్లా స్వీప్ నోడల్ అధికారులకు సూచించారు. ఈ విడియో సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీహర్ష, జెడ్‌పిసిఈఓ విజయనాయక్ సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అధికారులు

## ప్రభుత్వం రాజాసింగ్‌పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

- జాతీయ మాజీ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి
- విశ్వహిందు పరిషత్ నాయకుల ఆధ్వర్యంలో కల్వకుర్తి బంద్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ప్రభుత్వం రాజాసింగ్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని విశ్వహిందు పరిషత్ పిలుపు మేరకు కల్వకుర్తి పట్టణంలో వ్యాపార సముదాయాలు, చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. రాజాసింగ్ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కల్వకుర్తి పట్టణంలో విశ్వహిందు పరిషత్ పిలుపు మేరకు కల్వకుర్తి పట్టణంలో చేపట్టిన బంద్‌కు మద్ధతుగా ఉన్న హిందు సంఘాల నాయకులను, విశ్వహిందు పరిషత్ నాయకులను పోలీసులుఅరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న నాయకులను జాతీయ మాజీ ఓబీసీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి పరామర్శించి వారిని సొంతపూచీకత్తుపై విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం హిందువుల కార్యక్ర మాలకు ఒక విధంగా, ఇతర వర్గాల కార్యక్రమాలకు ఒకరకంగా వ్యవహరిస్తుందని, దానిలో భాగంగానే ఒక వర్గానికి చెందిన మునావర్ కామెడి షోకు ప్రభుత్వం దగ్గరుండి పోలీస్ బందోబస్తు మధ్య నిర్వర్తించడమేమిటని ప్రశ్నించారు. హిందు దేవుళ్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలనునిరసిస్తూ గోషామహల్‌ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా ఖండించి హిందు దేవళ్లపై చేపడుతున్న వ్యాఖ్యలను ఖండిస్తే పీడీయాక్ట్‌లను నమోదు చేసి జైలుకు పంపించడం దుర్మా ర్గమైన చర్యగా భావిస్తుందన్నారు. వెంటనే రాజాసింగ్‌పై పెట్టిన కేసులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో టీఆర్ఎస్ పార్టీ ఇలానే హిందువుల మనోభావాలను దెబ్బతీయాలని చూస్తే కేసీఆర్ హిందువుల పవర్ ఏమిటో చూపి స్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీనాయకులు మొగిలి దుర్గప్రసాద్, రాఘవేందర్‌గౌడ్, కృష్ణగౌడ్, బోడ నర్సింహ్మా, నరేష్, మహేష్‌రెడ్డి, సంతుయాదవ్‌తో పాటు పలువురు నాయ కులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న జాతీయ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి



కల్వకుర్తి బంద్ సందర్భంగా మూసి ఉన్న దుకాణ సముదాయాలు

## ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి రెండో జత యూనిఫాం అందేలా చర్యలు తీసుకోవాలి

- నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ రూరల్, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి, విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ గోవిందరాజులు మండల విద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల విద్యాధికారులతో రెండోజత ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం రెండోజత యూని ఫాంకు సంబంధించిన ఏకరూప దుస్తుల వస్త్రాలు అన్ని మండలాల విద్యా వనరుల కేంద్రాలకు చేరుకుందని, మహిళా సంఘాలకు, స్థానిక టైలర్లకు వెంటనే వస్త్రాన్ని అందజేసి రానున్న 15 రోజుల్లో రెండో జత యూనిఫాంను 78,554 మంది విద్యార్థులకు అందజేయాలన్నారు. అదేవిధంగా అన్ని తరగతుల విద్యార్థులకు అవసరమైన 5 లక్షల 2000 ల పాఠ్య పుస్తకాలను అన్ని మండలాలకు పంపిణీ చేయడం జరిగిందని, ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల బలోపేతానికి తనిఖీలు చేపట్టి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుపై దృష్టి సారించాలన్నారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయని 717 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కాగా 599 విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని, రాష్ట్రస్థాయిలో ఆరో స్థానంలో సప్లిమెంటరీ పరీక్షల్లో నిలిచిందన్నారు. 10 పరీక్షలు పకడ్బందీగా జరిగేలా మండల విద్యాధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని మండల విద్యాధికారులను ఆయన అభినందించారు. సమావేశంలో సెక్టార్ల అధికారిబరపటివెంకటయ్య, అన్నిమండలాల విద్యాధికారులు పాల్గొన్నారు.



మండల విద్యాధికారులతో మాట్లాడుతున్న డీఈఓ

## మధ్యాహ్న భోజనం నిధులు విడుదల: డీఈఓ

**నాగర్‌కర్నూల్ రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మార్చి నుండి జులై వరకు చెల్లించాల్సిన బిల్లులు రూ. 3 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదలయ్యాయని డీఈఓ గోవిందరాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ నుండి నిధులు విడుదల చేసినట్లు డీఈఓ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలకు రూ. 3 కోట్లు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే భోజన కార్మికుల వేతనాలు విడుదలయ్యాయని, రెండు, మూడు రోజుల్లో కార్మికుల ఖాతాకు జమ కానున్నట్లు ఆయన తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**కల్వకుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన కే. వెంకటయ్యకు మంజూరైన రూ.16వేలు, మల్లయ్యకు మంజూరైన రూ.40వేలు, కడ్తాల్ మండలం రావిచేడు గ్రామానికి చెందిన ఎస్.విక్రాంత్‌కు మంజూరైన రూ.52 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల పాలిటవరమన్నారు. అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారని, సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారు. కార్యక్రమంలో గోళి సురేందర్‌రెడ్డి ఉన్నారు.



## నేడు జిల్లాకు రానున్న కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేందర్‌నాథ్ పాండే

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ కేంద్రమంత్రి మహేంద్రనాథ్ పాండే జిల్లాకు రానున్నట్లు శుక్రవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వ్యవహారాలపై సమీక్ష నిర్వహించేందుకు జిల్లాలో శుక్రవారం రాత్రి 7 గం.లకు జిల్లా కేంద్రానికి చేరుకుని జిల్లా కేంద్రంలోని రైల్వే గెస్ట్‌హౌస్‌లో రాత్రి బస చేస్తారన్నారు. శనివారం ఉదయం పాతపాలమూరులోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు వెళ్లి పర్యటిస్తారు. అనంతరం జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ నివాసంలో అల్పాహారం చేయనున్నారని తెలిపారు. ఆ తర్వాత జిల్లా కార్యాలయంలో జిల్లా కోర్ కమిటి నాయకులతో సమావేశం కానున్నారు. అనంతరం వివిధ మోర్చాల నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12.30 గం.లకు పత్రికా విలేఖరుల సమావేశం ఆ తర్వాత మండల స్థాయి పార్టీ నాయకులతో సమీక్ష ఉంటుందన్నారు. ఆ తర్వాత వివిధ క్షేత్ర నాయకులతో సమావేశాలు ఉంటాయని తెలిపారు.

## ఉద్యోగాల భర్తీ రిజర్వేషన్ల విషయంలో అన్యాయం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** కేసీఆర్ ప్రభుత్వం రిజర్వేషన్లుకు మంగళం పాడుతూ నిమ్న వర్గాల విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తుందని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినటువంటి పోలీస్ ఉద్యోగాల భర్తీ పరీక్షల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగేలా అన్ని వర్గాలకు ఒకే విధంగా కటాఫ్ మార్కులు కేటాయించడం దుర్మార్గమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు 90శాతం ఉన్నారని, ఎన్నో ఏళ్ల నుంచి వారు ఎన్నో వివక్షలకు గురయ్యారని, వారికి అన్యాయం చోటు చేసుకుంటుందని రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను పట్టించుకోకుండా రిజర్వేషన్ ప్రకారం మార్కులనేది కేటాయించకుండా అన్ని వర్గాలకు ఒకే విధంగా మార్కులు పెట్టడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చోటు చేసుకుంటుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో నిర్వహిస్తున్నటువంటి ఉద్యోగాల భర్తీల విషయంలో పునరాలోచించుకొని రిజర్వేషన్ ప్రతిపాదికన మార్కులు కేటాయించాలని యువజన కాంగ్రెస్ తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## వినాయకుడి పూజలో పాల్గొన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు

**గద్వాల సెప్టెంబర్2 ప్రభాతావార్త:** జిల్లా కేంద్రంలోని 23వ వార్డు తెలుగుపేటలో కబీర్ దాస్ సర్సింహులు డిటిడిసి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె అరుణభరతసింహారెడ్డి అనంతరం డిటిడిసి యూత్ ఆహ్వానం మేరకు పూజ కర్యాక్రమానికి విచ్చేసిన సందర్భంగా డి.కె.అరుణ భరతసింహారెడ్డి గారికి పుష్పగుచ్ఛం అందజేసి గజామాలతో సత్కరించి శాలువతో సన్మానించి ధన్యవాదాలు తెలిపిన వారు కౌన్సిలర్ త్యాగరాజు, బిజెవైయం గద్వాల పట్టణ అధ్యక్షులు ఎం.కె ప్రవీణ్, మోహన్ యాదవ్, రంజిత్ వారు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారిని కలిసిన గద్వాల విద్యుత్ శాఖ డిఈ

**గద్వాల సెప్టెంబర్2 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గద్వాల వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖ డిఈ లక్ష్మణ్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన పూలమొక్కను అందజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్స్ నాగిరెడ్డి, నరహరి గౌడ్, తెరాస పార్టీ నాయకులు శేషంపల్లి నర్సింహులు, కురుమన్న అధికారులు పాల్గొన్నారు.

## గణపతి పూజలో రియల్ ఎస్టేట్ ఏజెంట్లు

**గద్వాల సెప్టెంబర్2 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వినాయక చవితి సందర్భంగా 28వ వార్డు శేరెల్లి వీధి నందు బిఎస్‌కె యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని పూజ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ ఏజెంట్లు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.స్వామి వారి తీర్థ ప్రసాదాలు తీసుకోని వినాయకుని ఆశీస్సులు పొందడం జరిగింది. అనంతరం చైర్మన్ బి.యస్. కేశవ్ రియల్ ఎస్టేట్ ఏజెంట్లు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో రియల్‌ఎస్టేట్ ఏజెంట్లు బిఎస్‌కె యూత్ సభ్యులు, మహిళు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నేడు ర్యాలీ

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలపై జిల్లా పౌరులకు అవగాహన కల్పించేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నేడు ర్యాలీ నిర్వహించనున్నట్లు సివిల్ జడ్జి జి. సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూపలు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రజలకు, వాహనదారులకు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ నియంత్రణ చట్టాలపై అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం 10.30 గం.లకు జిల్లా కోర్టు భవనం నుండి గాంధిపార్కు చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించబడుతుందన్నారు. అనంతరం ఈ ర్యాలీలో పాల్గొన్న పోలీస్ ఇన్స్‌పెక్టర్‌లకు, రవాణా శాఖ అధికారులతో కలిసి న్యాయవాదులు ట్రాఫిక్ నిబంధనలు, వాటి చట్టాలపై వాహనదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో జిల్లాలోని వాహనదారులు, కళాశాల విద్యార్థులు,పోలీస్‌శాఖ, రవాణా శాఖ అధికారులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

**తెల్కపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అప్రమత్తత అవసరమని పోలీస్ కానిస్టేబుల్ ఆంజనేయులు దశరథంలు అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని సిఎలఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి. రాజమహేందర్‌రెడ్డి, తెల్కపల్లి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్సనల్ లోన్లు ఇస్తామని ఆన్‌లైన్‌లో వచ్చే మెసేజ్‌లకు ఎవరు ప్రలోభపడరాదని వివిధ రకాల గిఫ్ట్‌లు మీకు వచ్చాయని మెసేజ్ ఓటిపి చెప్పండదని అడిగినప్పుడు ఎవరు కూడా ఓటిపి చెప్పకూడదని సూచించారు. గ్రామాల్లో వరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు సమాచారం అందజేయాలని తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆన్‌లైన్‌లో డబ్బులు వేయండని అడిగితే ఎవరు కూడా ఆకర్షణకు గురికాకూడదని అన్నారు. కార్యక్రమంలో సిఎల్ఆర్ విద్యా సంస్థ కరస్పాండెంట్ వి. రాజమహేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఎం. ప్రకాష్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతుకు రూ. 8 లక్షలు మంజూరు

**తెల్కపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దూర్, జంగమౌనిపల్లి, గట్టునెల్లికుదురు గ్రామాల రోడ్డు మరమ్మతుల కోసం ఎమ్మెల్సీ నిధుల నుండి రూ. 8 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం తెలిపారు. గ్రామాల్లోకి చేరుకున్న వారు అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చెప్పిన విధంగా మొరం రోడ్లకు మొరం మరమ్మతు కొరకై పెద్దూరు నుండి గట్టునెల్లికుదురు రోడ్ మరమ్మతుకు రూ. 4 లక్షలు అదేవిధంగా పెద్దూరు నుండి జంగమొనిపల్లి రోడ్డు మరమ్మతు కొరకు మరో రూ. 4 లక్షలకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెల్లరాళ్లపల్లి తండాలో డ్రై డే ఫ్రైడే..

**పానగల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి తాండాలో పానగల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.ఇంటి ఆవరణతో పాటు రోడ్లపై మురుగు నీరు నిల్వ ఉండడం కారణంగా దోమలు తయారై వాటిద్వారా విషజ్వరాలు ప్రబలే ప్రమాదంఉందని అవగాహన కల్పించారు. ఇంట్లోని పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని తెలిపారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలి

**ఖిల్లాఘనపుర్లం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండల తహసీల్దార్ కార్యాలయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ కింద ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని శుక్రవారం సేవాలాల్ యూత్ అసోసియేషన్ మామిడిమాడ ఆధ్వర్యంలో తహసీల్దార్ భానుప్రకాష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు రవి నాయక్ మాట్లాడుతూ తెలంగాన రాష్ట్రంలో పోలీసు రిక్రూట్మెంట్ లో భాగంగా ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు అర్హత మార్కుల్లో ఎంటీఎస్సీ అభ్యర్థులకు అన్యాయంగా రిజర్వేషన్ తొలగింపు చేయడం దారుణమని అన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఎస్టీ లకు రిజర్వేషన్ ఆధారంగా 40 మార్కులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు వర్తింపజేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలను అభివృద్ధి పరుస్తున్నామని చెబుతూ మోసం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ యూత్ అసోసియేషన్ సభ్యులు శ్రీను నాయక్, రోహిత్, జగదీష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలి

**లింగాల, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** నేత్రదానంపై అవగాహన పెంచుకుని, ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆప్తాల్మిక్ అధికారి గణేష్ అన్నారు. శుక్రవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ మహబూబ్‌నగర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా లింగాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే నేత్రదానం యొక్క ఆవశ్యకత గురించి ప్రజలలో అవగాహన కల్పించడానికి కృషి చేస్తామని నేత్రదానం ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానంపై అవగాహన కల్పించడానికి ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. కంటిచూపు లేకపోతే మనుగడ ప్రశ్నార్థకమని అన్నారు. కంటిచూపు లేక కారు చీకటిలోనే జీవితాన్ని గడుపుతున్న వారి జీవితాల్లో నేత్రదానంతో వెలుగు ప్రసాదించవచ్చని అన్నారు. కార్నియా సంబంధిత లోపాల కారణంగా కంటి చూపుకు నోచుకోలేని వారికి చూపును ప్రసాదించే అవకాశం ఉందని చెప్పారు.మరణించిన వ్యక్తులనుండి మాత్రమే నేత్రాలను సేకరిస్తారని అన్నారు. నేత్రదానం అంటే కంటి మొత్తాన్ని సేకరించడం కాదని మనిషి రూపం మారకుండా కంటిపై ఉన్న కార్నియా పొరను మాత్రమే సేకరిస్తారని తెలిపారు. నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు.నేత్రదానానికి ముందుతీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి వివరించారు. కార్యక్రమంలోఎంపిహెచ్ఓ ఎస్‌యుఓఅశోక్‌ప్రసాద్,ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులుకటకంవెంకటరాజు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత మాజీ సిఎం వైఎస్సార్ వర్ధంతి

- మరపురాని మహానేత వైఎస్ఆర్
- ఆయన ప్రవేశపెట్టిన పథకాలు చిరస్మరణీయం
- జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత ఎర్రశేఖర్

**జడ్చర్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ప్రజలు మర్చిపోలేని ఒక మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రముఖనేత ఎర్రశేఖర్ కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ఫ్లై ఓవర్ సమీపంలో గల వైఎస్ఆర్ విగ్రహానికిమాజీఎమ్మెల్యే ఎర్రశేఖర్ (ఎం. చంద్రశేఖర్) ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో వెంకటేశం, నిత్యానందం, అశోక్ యాదవ్, కరాటే శ్రీను, ఎర్ర ఆనంద్,అయ్యన్న,రాజశేఖర్‌రెడ్డి,రాధాకృష్ణ, మాచారం చారి, వంశి, రఘు, కృష్ణయ్య, ప్రకాష్, శేఖర్, ఖాజాపాషా, బాబా, గడ్డల విజయ్‌కుమార్, బెంజిమెన్, మురళి, గోపాల్‌నాయక్, సునిల్ సంక్ల, అనిల్‌సంక్ల, పరుశవేది,శ్రీను, యూనుస్,గౌస్, మన్యంశెట్టి, హుమాయూన్,నక్క రాఘవేందర్, శివ, యాదయ్య, కంచన్‌పల్లి నర్సింహ, దోనూర్ జంగయ్య పాల్గొన్నారు.

**రాజాపూర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతిని రాజాపూర్ మండల అధ్యక్షులు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చేసిన పథకాలు 108 సేవలు,ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రియాంబర్స్‌మెంట్ ఇంకా ఉన్నాయని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, మాజీ డిప్యూటి సర్పంచ్‌అంజయ్య,మైనార్టీ సెల్ నసీర్, మంగలి యాదగిరి, యువజన కాంగ్రెస్ రాజాపూర్ మండలం మాజీ అధ్యక్షులు పోలెమోని లింగం, యువజన కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ దారా నాగరాజు, అసెంబ్లీ సెక్రెటరీ బాలుముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు కోస్గి మల్లేష్, షబ్బీర్, డిప్యూటి సర్పంచ్ యాదయ్య, కృష్ణ, శ్రీశైలం, రాములు, శ్రీను, బాలకృష్ణ, రమేష్, కుమ్మరి రాజు, పల్లె రవి, రాజునాయక్, తిరుపతి, లింగమయ్య పాల్గొన్నారు.

**ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో:** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి పరిపాలనా సమయంలో జరిగిన అభివృద్ధిపై నెమరు వేసుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి, కంసాన్‌పల్లి సర్పంచ్ లక్ష్మినారాయణ, మాజీ ఎంపిటిసి మల్లమ్మ, సింగిల్‌విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రేణయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్‌సింగ్, సదగోడు ఉపసర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు భాస్కర్, వీరస్వామి, భాస్కర్, ధర్మారెడ్డి, అచ్యుతారెడ్డి, తిరుపతయ్య, తిరుపతయ్యగౌడ్, మెకానిక్ వెంకటయ్యగౌడ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**అమరచింత, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతి వేడుకలు శుక్రవారం వైఎస్ ఆర్ టీపీ ఆధ్వర్యంలో అమరచింత మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి వైఎస్ఆర్‌టీపీ జిల్లా నాయకులు దుబాయ్ మైనుద్దీన్, సైకిల్ కురుమన్న లు పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

**అడ్డాకుల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతిని మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, డిసిసి కార్యదర్శి గంగుల విజయమోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు రాములు, బాలయ్య,ఉపసర్పంచులసంఘం మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షులు గోవుల బాలరాజు, పట్టణ అధ్యక్షులు పరశురాములు,నాయకులువెంకట్‌రెడ్డి,రాంరెడ్డి, కురుమూర్తి, రమేష్, ప్రేమ్, పర్వతాలు, నాయకులు పాల్గొన్నారు.

**మక్తల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** స్వర్గీయ డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు, సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. భూమి, ఆకాశమున్నంత వరకు రాజశేఖర్‌రెడ్డి అభివృద్ధి పథకాలను ప్రజలు ఎన్నటికి మర్చిపోలేరని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన అభ్యున్నతవాది ఆరోగ్యశ్రీ, 108,104, సాగునీటి ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇల్లు, దళితులకు భూములు, రైతులకు ఏకకాలంగా బ్యాంకుల రుణాలు మాఫీ చేయడం, ఉచిత కరెంటు ఇవ్వడం, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఆసరా పెన్షన్లు అన్నింటిలో ముఖ్యంగా రైతన్నలకు వెన్నంటి ఉండి రైతు పక్షపాతిగా చరిత్రలో నిలవడం మరిచిపోలేనిదని ఆయనను స్మరించుకుంటూ ఆయన ఆత్మశాంతి కొరకు మౌనం పాటిస్తూ ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పాటుడపాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాకిటి శ్రీహరి, రాజుల ఆశిరెడ్డి, కట్ట సురేష్‌కుమార్, గొల్లపల్లి నారాయణ, బి. గణేష్‌కుమార్, ఎ.రవికుమార్,ఎం.శ్రీనివాసులు,కె.అంజప్ప, నాగేందర్, రవికుమార్, గోవర్ధన్, బహదూర్, మామిళ్ల నరసింహ రాజు, వెంకట్‌రెడ్డి,రాజేందర్, ఓబులేష్, చెన్నయ్యగౌడ్, కురువ ఆశప్ప, కురువబాలప్ప,గొల్లపల్లినరేష్,కిష్టప్పముఖ్యనాయకులు పాల్గొన్నారు.

**గోపాల్‌పేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలంలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోపాల్‌పేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సూవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివన్న, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కొంకి వెంకటేష్, మండలజనరల్ సెక్రెటరీ సుధాకర్‌రావు, మండల యూత్ అధ్యక్షుడుఎం.వీ బాలపీరు, చాకలపల్లి గ్రామ సర్పంచ్ నరహరి, చాకలిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య,నాయకులు ప్రవీణ్‌రెడ్డిచ దేవరాజు యాదవ్, శాంతయ్య, వెంకటేష్, శ్రీను, వార్డు సభ్యుడు వెంకటయ్య ఉన్నారు.

**వెల్దండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** చిరస్మరణీయుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని డీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి కొనియాడారు. 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో వైఎస్ చిత్రపటానికి డీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లురవి మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి వేల రూపాయల కోట్లు బడ్జెట్‌లో కేటాయించి పనులు ప్రారంభించి ప్రధాన కాల్వ ద్వారా నీళ్లు అందించినఘనత రాజశేఖర్‌రెడ్డికే దక్కిందన్నారు.తెలంగాణ ప్రభుత్వ హయంలో ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. 69వేల కోట్లు అప్పు ఉన్న రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత లక్షల కోట్లను అప్పులు చేసిందన్నారు. రాజీవ్‌గాంధీ, ఆరోగ్యశ్రీ సేవలను పేదలకు అందించి అయుష్షు పోసిన దేవుడని పేర్కొన్నారు. అత్యావసర సమయాల్లో 108తో ఆదుకున్నారని, 104తో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిట్లో వైద్య సేవలను చేరువులోకి తెచ్చారన్నారు.కార్యక్రమంలో నాయకులు జగదీశ్వర్‌రావు, పర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, శేఖర్, పుల్లయ్య, రాంచంద్రయ్య, గోపాల్ నాయక్, నాగేశ్వర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, శివనాయక్, గోపాల్, వినోద్, చెన్నయ్య తదితరులు ఉన్నారు.



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# ప్రజల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం

- టీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం మానేసి అభివృద్ధిపై దృష్టి పెట్టండి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆదిరమణారెడ్డి

**బాలానగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ప్రజల కోసమే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారని, ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే కాంగ్రెస్ పార్టీ అక్కడ ఉంటుందని, బాలానగర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం మానేసి అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుంటే అనవసరమైన ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదిరమణారెడ్డి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలోని హిల్‌పార్కు హోటల్‌లో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు భూదందాలకు ఇచ్చిన ప్రాధాన్యత, ప్రజల సమస్యలను పరిష్క రించడానికి ఇవ్వడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే వారి అనుచరులు భూములు కొన్న స్థలాల్లో బిటి రోడ్లు వేస్తున్నారు. కానీ చిన్నరేవల్లి నుండి బాలానగర్ వరకు గుంతలమయం అయిన బిటి రోడ్డుకు మాత్రం మోక్షం



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనిరుధ్‌రెడ్డి పాదయాత్ర చేస్తే పెళ్లి ఊరేగింపు లాగా ఉందని టిఆర్ఎస్ నాయకులు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని వాపోయారు. గల్లి రోడ్లకు బిటి రోడ్లు వేశారు కానీ ప్రధాన రహదారులకు ఎందుకు వేయరో వారే ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కేవలం శంకుస్థాపనకు పరిమితమైందని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. చిన్నరేవల్లి, బాలానగర్ మధ్య రోడ్డుకు రూ. 21 కోట్లు ఖర్చవుతుందని దొంగ పత్రాలు సృష్టించి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వెంకట్‌నాయక్, రాజేశ్వర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సోమ్లనాయక్, బాబునాయక్ పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఐక్యత ఫౌండేషన్

**వెల్దండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పలు గ్రామాల్లోని అభివృద్ధి పనులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పనులకు శ్రీకారం చుట్టారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు గిరిజన నృత్యాల మధ్య అపూర్వ స్వాగతం పలికారు. వెల్దండ మండల పరిధిలోని గుండాల, ఉబ్బలగట్టు తాండ గ్రామ పంచాయతీల్లో శుక్రవారం రాఘవేందర్‌రెడ్డి పర్యటించి గ్రామాల్లోని పలు కాలనీల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉబ్బలగట్టుతాండ గ్రామ పంచాయతీ పరిధిలోని జానలగట్టుతాండ, మల్లయ్యగుండు తాండాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువకులు రాఘవేందర్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో నిర్వహించే సేవాలాల్ మహారాజ్‌కరపత్రాలను విడుదల చేశారు. ఉబ్బలగట్టుతాండలోని ఇలియాసాద్ ఆలయానికి రూ.2. 50లక్షలు, 150 మీటర్ల మేర సీసీ రోడ్డు, మల్లయ్యగుండులోని మహంకాళికి రూ.1.50లక్షలు, ఆంజనేయస్వామి దేవాలయానికి రూ.1లక్ష ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం గుండాల గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన ఏకలవ్య పాఠశాలను రాఘవేందర్‌రెడ్డి సందర్శించగా విద్యార్థులు బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు. గురుకులంలోని పలు సమస్యలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అంబరామ లింగేశ్వరస్వామి దేవాలయంలో దర్శనానికి వెళ్లగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో రాఘవేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ మైసయ్యలకు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు.



సుంకిరెడ్డికి స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

ఆలయ అర్చకులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. దేవాలయ ఆవరణలో అతిథి గృహ నిర్మాణానికి రూ.10లక్షలు కేటాయించాలని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని కోరగా ప్రతిపాదనలు తయారు చేసి అందిస్తే నిధులు అందిస్తానన్నారు. ఆంజనేయస్వామి దేవాలయానికి రూ. 2లక్షలు, రేణుక ఎల్లమ్మ దేవాలయానికి రూ.1.50లక్షలు, చెన్నకేశవస్వామి ఆలయానికి రూ.1.16లక్షలు అందిస్తామని, నేటి నుంచే పనులను ప్రారంభించాలన్నారు. గ్రామానికి చెందిన కొమ్ము సాయిలు, అంజమ్మ, లలిత కుటుంబాలనుపరామర్శించి వారి కుటుంబాలకు అండగా నిలుస్తామన్నారు.కార్యక్రమంలో నాయకులు వెంకట్ నాయక్, పర్వత్‌రెడ్డి, ఫౌండేసన్ సభ్యులు రమేష్‌నాయక్, ఉప సర్పంచ్ రాజు నాయక్, లక్ష్మారెడ్డి, సర్పంచ్ వరలక్ష్మిపంతునాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, నారాయణనాయక్, కొండల్, కృష్ణారెడ్డి, కొండల్ యాదవ్, శంకర్,శ్రీను,జయరాంనాయక్, గోపాల్‌నాయక్, కీమ్య నాయక్,ల క్ష్మణ్, దేవీలాల్,చంద్రశేఖర్‌తో పాటు తదితరులు

## విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన

**మక్తల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే నర్వ బాలికల పాఠశాలలో జిల్లా అగ్నిమాపక దళం కార్యాలయం సిబ్బంది అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బంది పి. వెంకటయ్య స్టేషన్ ఫైర్ ఆఫీసర్, వెంకటయ్య లీడింగ్ ఫైర్‌మెన్, నర్సింహ డ్రైవర్ ఆపరేటర్, రాజు, రాజశేఖర్‌రెడ్డి ఫైర్‌మెన్ అవగాహన కల్పించారు. అగ్నిమాపక జిల్లా అధికారి సుధాకర్, పాఠశాల ప్రిన్సిపల్ అభ్యర్థన మేరకు వెంటనే స్పందించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



## ఘనంగా వినాయక నవరాత్రులు



వినాయక నవరాత్రులు నిర్వహిస్తున్న దృశ్యం

**జడ్చర్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** వినాయక నవరాత్రులలో భాగంగా స్థానిక వినాయకనగర్ కాలనీ బాదేపల్లి బృందంతో స్థాపించిన శ్రీ విఘ్నేశ్వర స్వామి మండపం వద్ద శుక్రవారం కిషన్ ప్రభు ధర్మ ప్రచార సమితి భక్త బృందంచే శ్రీభగవద్గీత పారాయణం, శ్రీ విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా సంకీర్తన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రముఖ సాహితివేత్త ఉమ్మెత్తల మహేశ్వర్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సభ నిర్వహించి వినాయక నవరాత్రి ఉత్సవాలు – హిందూ ధర్మం వైభవం గూర్చి తెలిపారు. అనంతరం వినాయక నగర్ మండప భక్త బృందంచే వెలుగొమ్ముల గ్రామానికి చెందిన కీ.శే.ఎన్నంనారాయణ గుప్తస్మారకార్థం మహేష్ కిరాణం ఆధ్వర్యంలో దాదాపు 1600ల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మోహన్‌బాబు, మహేష్‌కుమార్, రాఘ వేందర్, భగత్‌సింగ్ గ్రూప్‌సభ్యులు,వినాయక నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

**వెల్దండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతోపాటు వెల్దండ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతిష్టించిన గణనాథుడి వద్ద భక్తులు పూజలు ఘనంగా నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రంలోని పాండురంగనాయక దేవాలయంలో రిటైర్డు ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు యెన్నం కృష్ణారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ప్రత్యేక పూజలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, నాయకులు సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డి, కిషన్‌రావు, రంగారావు, జంగాచారి, చెన్నయ్య, శంకర్, దేవేందర్, శేఖర్, రాజేష్, వెంకటేష్, అరుణ, విజయ, కళావతి, అంజనమ్మతో పాటు తదితరులు ఉన్నారు.

## ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి



**అచ్చంపేట అర్బన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలో నిర్మాణం చేసిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చిన లబ్దిదారులకే ఇవ్వాలని బల్మూరు మండల కేంద్రంలో ఇళ్ల స్థలాల పట్టా లిచ్చిన లబ్దిదారులకు ఇండ్లు నిర్మా ణం చేసుకునే అవకాశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాల రాజుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దేశ్యనాయక్, మండల కార్యదర్శి శంకర్ నాయక్‌లు మాట్లాడుతూ 2012 సంవత్సరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితంగా 116 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఇండ్ల నిర్మాణం చేసుకున్న లబ్దిదారుల ఇండ్లను రెవెన్యూ అధికారులు,పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఇళ్లను కూల్చడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్ల స్థలాల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం. శంకర్‌నాయక్, జిల్లా నాయకులు మల్లేష్, సిపిఎం పార్టీ మండల నాయకులు ఎండి లాల్ మహ్మద్, చింత మహేం దర్‌జీ, ఆంజనేయులు, సి. భాస్కర్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆసుపత్రి నిర్మాణ పనులు



**ఉప్పునుంతల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో వైద్య విధాన పరిషత్ పరిధిలో నిర్మిస్తున్న 30 పకడల భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. పనుల్లో ఎలాంటి నాణ్యత లోపించకుండా పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. సదరు కాంట్రాక్టర్ పనులు వేగవంతం చేస్తున్నప్పటికి నాణ్యతా ప్రమాణం తగ్గకుండా చేసేవిధంగా చూడాలని ప్రజాప్రతినిదులను మండల ప్రజలు కోరుతున్నారు. ప్రజాప్రతినిధుల అండదండలతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత మూడు సంవత్సరాల క్రితం అప్పటి వైద్యశాఖ మంత్రి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేసినప్పటి నుంచి పనులు ప్రారంభించలేదు. ఇటీవల సదరు కాంట్రాక్టరు పనులు చేపడుతున్నప్పటికి పర్యవేక్షణ కొరవడింది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వనపర్తిలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాలతో వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణ పను లను వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ లు ప్రారంభించా రు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ మాట్లాడుతూ గత సంవ త్సరంగా హైదరాబాద్ రోడ్డునుండి రాజీవ్‌చౌరస్తా వరకుజరుగు తున్నటు వంటి రోడ్డు విస్తరణలో భాగంగా డిస్మిటల్ చేసిన రోడ్లన్నీ నూతనంగా రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం రామా టాకీస్ దగ్గర పనులను ప్రారంభించారు. మరో 10,15 రోజుల్లో మొత్తం రోడ్డును పూర్తి చేయడం జరుగుతుందని ఈసందర్భంగా కాంట్రాక్టర్లను పనులు నాణ్య వంతంగా చేయాలని మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్‌లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగ్యరాజ్, అజిస్థాన్, సునీల్, వాల్మీకి పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలకు భారీగా తరలిరండి



**అమరచింత, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఈనెల 4 నుండి 7వరకు జరిగే సీపీఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలకు కార్యకర్తలు, రైతులు, వ్యవసాయ కూలీలు భారీగా తరలి రావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు కోరారు. శుక్రవారం అమ రచింత మున్సిపల్ కేంద్రంలో సీపీఐ జెండా కట్ట దగ్గర సీపీఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాలపై ఈ మహాసభలో చర్చిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో సీపీఐ నాయకులు భాస్కర్, అబ్రహం, కుతుబ్, శ్యాంసుందర్, మల్లేష్, ఇజ్రాయిల్ ఉన్నారు.

## 40వ రోజుకు చేరిన విఆర్ఎల సమ్మె



**అచ్చంపేట అర్బన్, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** ఆగని నిరవధిక సమ్మె అచ్చంపేట లో అలుపెరగని పోరాటం 40వ రోజుకు చేరిన విఆర్ఎల సమ్మె రాష్ట్ర విఆర్ఎ- జెఎసి పిలుపు మేరకు అచ్చంపేట మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాల యంలో ఇంకా కొనసాగుతుంది. ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో హామీ ఇచ్చిన పేస్కేల్ వచ్చే వరకు పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదని అచ్చంపేట మండల విఆర్ఎ జెఎసి చైర్మర్ పరమేశ్వర్ అన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట మండల విఆర్ఎ జెఎసి, కో చైర్మన్ శోభారాణి, వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి సాజిత్, ప్రచార కార్యదర్శి రాంగోపాల్, శాంతయ్య, కోశాధికారి నిరంజన్, సభ్యులు రాములు, చిట్టయ్య, నిరంజన్, తవిటి ఆంజనేయులు, గువ్వ వెంకటేష్, చాంద్‌బి, హనుమంతు, మహేష్, శ్రీను, బుద్దుల ఆంజనేయులు, కవిత, ఉమా, అనిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో కొనసాగుతున్న మరుగుదొడ్ల పరిశీలన



బుసిరెడ్డిపల్లి గ్రామంలో సర్వే చేపడుతున్న అధికారులు

**పాన్‌గల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి తాండా, బుసిరెడ్డి, తదితర గ్రామాలలో ప్రత్యేక అధికారుల బృందం మరుగుదొడ్ల పరిశీలన కార్యక్రమం శుక్రవారం 2వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంగికి వెళ్లి అధికారులు ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్ల ను వాడుతున్నారా లేదా అనే దానిపై విచారణ చేపట్టారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో స్వచ్ఛ భారత్ మిషన్, ఐహెచ్ఎల్ పథకం ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేయడంతో గ్రామాలలో 100% ప్రజలు మరుదొడ్లు నిర్మించుకున్న అప్పటికీ వాటిని వినియోగించడం లేదనే ఉద్దేశంతో ప్రభుత్వం సర్వే చేపడుతుందని ఆయా గ్రామాలలో సర్వే అధికారులు కతలప్ప, రవి, నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే బృందం సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సీపీఎం వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న సీపీఎం పార్టీ నాయకులు

**అమరచింత, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలో దుంపాయికుంట సర్వేనెంబర్ 586-587 ప్రభుత్వ భూమిలో ఇళ్లు లేని పేదలకు పట్టాలిచ్చింది 25 ఏళ్లు గడుస్తున్న స్థలం చూపడం లేదని అనేక సార్లు ఉద్యమాలు చేసిన అధికారులు, పాలకులు స్పందిచక పోవడం వల్ల ఈనెల 6న అమరచింత దుంపాయికుంట లో పట్టాలిచ్చిన లబ్దిదారుల ఆధ్వర్యంలో గుడిసెలు వేస్తామని సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం మండల తహసిల్దార్ సింధూజ కు సీపీఎం మండల కార్యదర్శి జీఎస్ గోపి, జిల్లా నాయకులు బి.వెంకటేష్, ఆర్ఎన్ రమేష్, సీపీఎం మండల నాయకులు అజయ్ లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవ, తిరుమలేష్, సుధాకర్, రాజు, వెంకటేష్, ఫయాజ్, తదితరులు ఉన్నారు.

## తాడిపర్తిలో వైద్య శిబిరం

**గోపాల్‌పేట, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలం తాడిపర్తి గ్రామంలో క్షయ వ్యాధి పై వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తాడిపర్తి తో పాటు చెన్నూరు గ్రామంలో తెమడ పరీక్షలు నిర్వహించి దాదాపు 44 మంది అనుమానితుల తెమడ జిల్లా ల్యాబ్ కు పంపించినట్లు డాక్టర్ మంజుల తెలిపారు. నిర్ధారణ అయినవారికి పౌష్టికాహారం కోసం రూ.500 లు ప్రభుత్వం అందజేస్తుందని డాక్టర్.క్లైవిన్‌మార్క్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సురేష్ కుమార్, సుచిత్ర, శోభారాణి, నాగలక్ష్మి, లత, మాధవి, ఆశాకార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషీయన్స్ ఉన్నారు.

# నిబంధనలను తుంగలో తొక్కుతున్న హైస్కూల్

- ◆ విద్యాశాఖ నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ హైస్కూల్ యాజమాన్యం
- ◆ చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్




రోడ్డుపై బస్సుకోసం నిరీక్షిస్తున్న విద్యార్థులు

**జడ్చర్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణ కేంద్రంలోని రాఘవేంద్ర థియేటర్ ఎదురుగా ఉన్న కాకతీయ హైస్కూల్ (ప్రైవేట్) ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నారు. నర్సరీ మొదలుకొని పదవ తరగతి వరకు విద్యాబోధన అందిస్తున్న ఈ బడి యాజమాన్యం ఇష్టానుసారంగా కొనసాగిస్తుండడం గమనార్హం. నిబంధనలను తుంగలో తొక్కుతూ ఫస్ట్‌ఫ్లోర్‌పై పాఠశాల నడుపుతున్నారు. పాఠశాలకు ఆటస్థలం గాని, ప్రార్థన చేసుకునే సౌకర్యం లేకపోవడం గమనార్హం. తరగతి గదులు సైతం చాలా ఇరుకుగా ఉన్నాయి. దీంతో విద్యార్థులు రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. స్కూల్ కింద గ్రౌండ్ ఫ్లోర్‌లో మన గ్రోమోర్ ఎరువుల షాపు, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు ఉన్నాయి. షాపుకు, బ్యాంకుకు వచ్చే సందర్శకుల వాహనాలు నిలపడానికి కూడా అక్కడ పార్కింగ్ స్థలం లేదు. ఈ క్రమంలో స్కూలు ప్రారంభ సమయం విడిచే సమయంలో స్కూల్ బస్సులను నాగర్ కర్నూల్ ప్రధాన రహదారిపై నడిరోడ్డున నిలిపి విద్యార్థులను ఎక్కించుకుంటున్న పరిస్థితి నెలకొంది. దీంతో ఈ రోడ్డు గుండా ఆయా సమయాల్లో వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు గాని, ప్రయాణికులకు గాని ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే జవాబుదారి ఎవరు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, ట్రాఫిక్ నియంత్రణ పోలీస్ సిబ్బంది తక్షణమే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన చేసిస్కూల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రక్తదానం మహాదానం



రక్త దానం చేస్తున్న జనసేన నాయకులు

**ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు**

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ 51వ పుట్టిన రోజును పురస్కరించుకొని జనసేన పార్టీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో యువశక్తి ఫౌండేషన్ నిర్వహణలో జరిగిన రక్తదాన కార్యక్రమంలో 56 మంది జనసేన కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ సమాజంలోని యువత ప్రజలకు ఉపయోగపడే సేవలను అందిస్తూ మంచి సేవాభావంతో ముందుకు వెళ్లాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మందిని ప్రాణాపాయం నుంచి కాపాడిన వాళ్లం అవుతామని, సాటి మనిషికి సాయం చేసే ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు అలవరుచుకోవాలని తెలిపారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, మెగాస్టార్ చిరంజీవి సేవాస్ఫూర్తితో జనసేన కార్యకర్తలు మెగా అభిమానులు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, వనపర్తి జిల్లా ముఖ్య నాయకులు ముకుంద నాయుడు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా యూత్ సెక్రటరీ బాలకృష్ణ, జనసేన నాయకులు శేఖర్, సురేష్, ఉత్తేజ్, శ్రీరామ్, ప్రవీణ్ కుమార్, వెంకటేష్, ప్రకాష్, శివ, శ్యామ్, రాములు, బండలయ్య, రాజేష్, రమేష్, సురేష్, రాము. నవీన్, యువశక్తి ఫౌండేషన్ కాగితాల మధు, సంబందిత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహాన్ని మార్చిన దుండగులను చట్టప్రకారం శిక్షించాలి



**వనపర్తి టౌన్, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో గల బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధరాత్రి సమయంలో తొలగించినటువంటి దుండగులను వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించాలి. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తున్నారని తెలిసిన వెను వెంటనే కుల ప్రజా సంఘాల నాయకులుగా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది ఆ విధంగా చూసుకుంటే మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్‌బి అధికారులకు సంబందిత అధికారులకు ఎలాంటి సమాచారం, తీర్మానాలు లేకుండా బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధరాత్రి మార్చడం దుర్మార్గమైన చర్యగా పరిగ ణిస్తున్నాము అని అన్నారు. ఆ యొక్క విగ్రహ పత్రిష్టాపన చేస్తూనే కొత్తదిమ్మె పై కొత్త విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది పాత విగ్రహాన్ని ఉన్నటువంటి దిమ్మెను పూర్తిగా ధ్వంసం చేసి అంబేద్కర్ ను అవమానించడం జరిగిందని అన్నారు. విగ్రహ నూతన దిమ్మెకు ఉన్న శిలాఫలకంపై మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేరు, యున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ ల పేర్లు శిలాఫలకం పై ఉంది కాబట్టి ఇది వరకు ఉన్న విగ్రహ ధ్వంసం కారకులుగా వీరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ నాయకులు గా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగనమోని చెన్నరాములు ముదిరాజ్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం నాగరాజు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు మెంటపల్లి రాములు మాదిగ, తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగన్న మాదిగ, స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్, మహజన సోషలిస్ట్ జిల్లా కోఆర్డినేటర్ మంద నరసింహ మాదిగ, బంజారా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్, ఎస్సీ ఉపకులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్, దళిత అభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షుడు ద్వారపోగు రవి, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా సీనియర్ నాయకులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, ఎస్సీ ఉపకులాల రాష్ట్ర అధ్యక్షుడుతురుపతి రాము, మారోజు ఆశయ సాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు చిరంజీవి, గంధం శ్రీకాంత్, మాదిగ ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకారం




లయన్స్ సభ్యులకు చార్టర్ ప్రజంటేషన్ చేస్తున్న దృశ్యం

**ఉట్కూర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్రవారం నూతన లయన్ క్లబ్ ఆఫ్ ఉట్కూర్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లయన్ క్లబ్ అధ్యక్షులు డా. జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శిగా డి. హనుమంతు, కోశాధికారిగా జయప్రకాష్‌రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులచే లయన్ హరినారాయాణ భట్టాడ్, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా సుమారు 30 మంది నూతన లయన్స్ సభ్యులచే లయన్ కోటేశ్వర్ రావు సెకండ్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ ప్రమాణ స్వీకారం జరిపించారు. స్టార్ గవర్నర్ లయన్ జూలూరి రఘు, అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి వారి కార్యవర్గ సభ్యులకు చార్టర్ ప్రజెంటేషన్ చేశారు. డిస్ట్రిక్ గవర్నర్ జూలూరి రఘు మాట్లాడుతూ లయన్ క్లబ్ ఆఫ్ ఉట్కూర్ సభ్యులు సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎక్కడ అవసరమైతే అక్కడ సేవా కార్యక్రమాలను నిర్వహించాలని, ఇది ఒక అంతర్జాతీయ సంస్థఅని ప్రతి ఒక్కరు లాభాపేక్ష లేకుండా సేవ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో లయన్ నటరాజ్ పిడిజి రీజన్ చైర్మన్ ఉదయశా, జోన్ చైర్మన్ ఎక్స్టెన్షన్ చైర్మన్ ఎస్. రమేష్‌రావు, మహేందర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ పిఆర్ఓ శ్రీధర్, క్వెస్ట్ కో ఆర్డినేటర్, మక్తల్ భీమా అధ్యక్షులు ఎస్. జైపాల్‌రెడ్డి, కార్యదర్శి డివి చారి, లయన్ సభ్యులు బి.కొండయ్య, కె. శ్రీనివాసులు, బి.అంబదాసురావు, నారాయణపేట పట్టణ క్లబ్ సభ్యులు కె. సుదర్శన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు, నారాయణపేట క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, సేడం షాపూర్ క్లబ్ సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ అతిథులకు లయన్ క్లబ్ ఆఫ్ ఉట్కూర్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు శాలువాతో సత్కరించి మెమెంటోను బహూకరించారు. కార్యక్రమానికి లయన్ శెట్టి రమేష్ వ్యాఖ్యాతగా వ్యవహరించి సభను ఆకర్షణీయంగా జయప్రదం చేశారు. కార్యదర్శి డి. హనుమంతు, వందన సమర్పణ చేశారు.

# టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి



సమావేశమైన అలంపూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు

**ఇటిక్యాల సెప్టెంబర్2 ప్రభాతవార్త:** ఉండవెల్లి మండలం కలుగొట్ల గ్రామంలో జెడ్పిటిసి రాములమ్మ తనయుడు కలుగొట్ల తేజ ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గంలోని 7 మండలాలకు చెందిన టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సమావేశమై ప్రస్తుతం అలంపూర్ తాలుకాలో ఆయా పార్టీలు అలంపూర్ తాలుకాలో ఆయా పార్టీలు అలంబిస్తున్న రాజకీయ విధానాలపై మరియు తెరాస పార్టీ ప్రస్తుతం సమన్వయ లోపంతో ఉన్నందువల్ల ప్రజాప్రనిధులు సమీక్షించుకొని మన ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై మరియు సంక్షేమ పథకాలపైన మన రాష్ట్ర ప్రజానీకానికి చేస్తున్న వివిధ పథకాలపై సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్దిని మరియు పార్టీని బలోపేతం చేయాలని ఈ రెండు అంశాలపై ప్రజలల్లోకి బంగా తీసుకెళ్లాలని ప్రజాప్రతినిధులందరు కలిసి నిర్ణయించుకున్నారు. ఈకార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా మాజీ గ్రంథాల చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇటిక్యాల మండల జెడ్పిటిసి హనుమంత్‌రెడ్డి, రాజోలి ఎంపిపి భర్త నతనేయులు, అలంపూర్ జెడ్పిటిసి భర్త ఇస్మాయిల్, ఐజ జెడ్పిటిసి భర్త నరసింహారెడ్డి, ఉండవెల్లి మండలం జెడ్పిటిసి రాములమ్మ తనయుడు తేజ, అలంపూర్ మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రాందేవ్ రెడ్డి, ఇటిక్యాల ఎంపిపి భర్త శ్రీధర్‌రెడ్డి, క్యాతూరు పిఎసిఎస్ చైర్మన్ రాఘవ రెడ్డి, ఇటిక్యాల పిఎసిఎస్ చైర్మన్ రంగారెడ్డి, మానవపాడు పిఎసిఎస్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, వడ్డెపల్లి పిఎసిఎస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, అలంపూర్ ఎంపిపి భర్త కాశాపురం గోకారి, ఐజ మాజీ జెడ్పిటిసి పులకల్ హనుమంతు మరియు తదితరులు పాల్గొన్నారు.

## 50వేల నగదు అందజేసిన జెడ్పిచైర్‌పర్సన్

**గద్వాల సెప్టెంబర్2 ప్రభాతవార్త:** 2021 సంవత్సరంలో గద్వాల జిల్లా కేంద్రంలో బాల భవన్‌లో టీచర్స్ డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మనకు చదువు చెప్పిన గురువుల రోజు సందర్భంగా 50వేల రూపాయలు అందజేస్తామని చెప్పడంతో ఈ సంవత్సరం టీచర్స్ డే ఖర్చుల కొరకు జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పిచైర్ పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సిరాజిద్దీన్ గారికి 50వేల రూపాయలు నగదును జిల్లా క్యాంపు కార్యాలయంలో అందజేశారు.



## గణనాధుని దర్శించుకున్న అదనపు ఎస్పీ



**ఇటిక్యాల సెప్టెంబర్2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో స్వామి వివేకానంద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని మూడవ రోజు పూజ కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్పీ రాములు నాయక్ దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీని నిర్వాహకులు సన్మానించారు. మూడవ రోజు పూజ కార్యక్రమంలో భాగంగా ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెడ్ క్వార్టర్ డి.ఎస్.పి ఇమ్మానుయేలు ఇటిక్యాల ఎస్ఐ గోకారి, ఎర్రవల్లి సర్పంచు రవి, పరిపూర్ణచారి, శ్యామ్ రావు, లక్ష్మయ్యశెట్టి, శివ, మనోజ్, బ్రహ్మేశ్వర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించాలి

**ఉప్పునుంతల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండలంలో అన్ని అర్హతలు కలిగిన వారికి పెన్షన్లు ఇవ్వకుండా అనర్హులకు ఇచ్చారని మరో వెయ్యిమంది వరకు పింఛన్లు మంజూరు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి, కంసాన్‌పల్లి సర్పంచ్ లక్ష్మినారాయణలు, ఎంపిడిఓ విజయ భాస్కర్ ముందు వాపోయారు. కంసాన్‌పల్లి గ్రామంలో అర్హులైన వారు చాలామంది మిగిలిపోయారని వారు దరఖాస్తులు చేసుకున్నా మంజూరు కాలేదని 50 మంది వరకు పింఛన్లు రావాలని వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ డిమాండ్ చేశారు. వెంటనే అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని మంజూరైన పింఛన్లపై పారదర్శకంగా విచారణ జరిపితే అర్హులైన వారికి న్యాయం జరుగుతుందని వారు డిమాండ్ చేశారు.

## వాహనదారులకు అవగాహన

**గద్వాల సెప్టెంబర్2 ప్రభాతవార్త :** డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటాం గద్వాల ఎస్సై విజయ్ భాస్కర్ గద్వాల టౌన్ మద్యం మత్తులో వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన కఠిన చర్యలు తీసుకుంటామని గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారికి ప్రతి శుక్రవారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ కార్యలయంలో సాయుధ దళాల డిఎస్పీ ఇమాన్యుల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ విజయ్‌భాస్కర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడపడం వలన ఆయా పోలీస్ స్టేషన్‌లోనమోదు అయిన 27మంది డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పటుబడిన వ్యక్తులకు తాగి వాహనాలు నడిపడం వల్లన జరిగే అనర్థాల గురించి కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగింది. తాగి మళ్లీ మళ్లీ వాహనాలు నడిపి పట్టుబడితే జిల్లా ఎస్పీ పోలీస్ ప్రధాన కార్యాలయంలో వాహనదారుల యొక్క తల్లిదండ్రుల లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సింగ్ ఇవ్వడం జరుగుతుందని వారు ఎస్ఐ విజయ్‌భాస్కర్ తెలియజేశారు. అలాగే వారికి ట్రాఫిక్ నియమ నిభందనలను గురించి అనగా డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడ్, పెండింగ్ ఈ చాలన్స్, హెల్మెట్ ప్రాముఖ్యత, డ్రైవింగ్ లైసెన్స్, ఓవర్లోడ్ ప్యాసింజర్, రాంగ్ రూట్, సిగ్నల్ జంప్, సెల్‌ఫోన్ డ్రైవ్, సీట్ బెల్ట్, ఇన్సూరెన్స్ వాహన పత్రాలు మొదలైన వాటిని గురించి వివరించి గతంలో జరిగిన సంఘటనలపైన వీడియెలు చూపించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. అని ఎస్సై అన్నారు. మద్యం సేవించివాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి చాలా మంది చనిపోయి వారివారి కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలకు ముప్పని రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయని అన్నారు. అదేవిధంగా రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నియమ నిబందనలు పాటించాలని హెచ్చరించారు. ప్రతి ఒక్క వాహనదారుడు ఇంకెప్పుడు మద్యం తాగనని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హోం గార్డ్స్ కృష్ణనాయుడు, బలరాం, శివకుమార్, రమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

## అతివేగంగా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు

### -భయాందోళనకు గురవుతున్న పాదచారులు

**ఉప్పునుంతల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** దుందుబి వాగు పరిసర ప్రాంతాల నుంచి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న ఇసుక వాహనాలు అతి వేగంగా వెళ్తుండడంతో పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. సదగోడు, కంసాన్‌పల్లి మార్గాల గుండా ఉప్పునుంతల మీదుగా అచ్చంపేట వరకు భారీగా ట్రాక్టర్లు తరలి వెళ్తూ అతివేగంగా వెళ్తున్నా పట్టించుకునే అధికారులు లేక ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయోనని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ఇసుక ట్రాక్టర్లపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నేడు మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ర్యాలీ

**నారాయణపేట, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలపై జిల్లా పౌరులకు అవగాహన కల్పించేందుకు నారాయణపేట జిల్లా మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నేడు ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్, మండల లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ మహ్మద్ అబ్దుల్ రఫీ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిలాలోని ప్రజలకు, వాహనదారులకు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ నియంత్రణ చట్టాలపై అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం 11 గం.లకు జిల్లా కోర్టు భవనం నుండి చిట్టెం నర్సిరెడ్డి కూడలి, వీర సావర్కర్ చౌరస్తా మీదుగా తిరిగి కోర్టు భవనం వరకు ర్యాలీ నిర్వహించబడుతుందన్నారు. అనంతరం ఈ ర్యాలీలో పాల్గొన్న పోలీస్ ఇన్స్‌పెక్టర్లు, రవాణాశాఖ అధికారులతో కలిసి న్యాయవాదులు ట్రాఫిక్ నిబంధనలు, వాటి చట్టాలపై వాహనదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలోజిల్లాలోని వాహనదారులు, కళాశాల విద్యార్థులు, పోలీస్‌శాఖ, రవాణాశాఖ అధికారులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని తెలిపారు.

## అర్హులకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి



పాన్‌గల్ ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీధర్ రెడ్డి

**పాన్‌గల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాలలో అర్హులైన వారందరికి ఆసరా పెన్షన్లు మంజూరు చేసేందుకు కృషి చేయాలని మండల పరిషత్ అధ్యక్షుడు మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి కి దరఖాస్తులు అందజేశారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల ప్రజలు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి ని కలిసి తమ గోడును వినిపించారు. ఆసరా పెన్షన్ కు అర్హత ఉన్నప్పటికీ తమకు పెన్షన్ మంజూరు కాలేదని వాపోయారు. తమకంటే చిన్న వాళ్లకు పెన్షన్లు మంజూరు అయ్యాయని ఎంపీపీ దృష్టికీ తీసుకువచ్చారు. అనంతరం ఎంపీపీ శ్రీధర్ రెడ్డి స్పందిస్తూ నిజమైన అర్హులకు పెన్షన్లు మంజూరు కాని విషయాన్ని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ల దృష్టికీ ఇదివరకే తీసుకెళ్లడం జరిగింద పాన్‌గల్ మండలంలో ప్రతి అర్హుడికి పెన్షన్ మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిక్కెపల్లి సర్పంచ్ ముంత బాలస్వామి యాదవ్,, నాయకులు హన్మంతు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లిలో పూజలు చేసిన మాజీ చైర్మన్



**ఇటిక్యాల సెప్టెంబర్2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్య క్షేత్రంలో గల ఆంజనేయస్వామి ఆలయాన్ని గద్వాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారితో ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో పుటాన్‌పల్లి సర్పంచు హర్షవర్ధన్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## 5న గ్రామపంచాయతీ కార్మికుల ఛలో కలెక్టరేట్

**మూసాపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండలంలోని కొమిరెడ్డిపల్లిలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశం జరిగింది. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఈఎంపీలయెస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కురుమూర్తి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జిఓ 4 ప్రకారం కార్మికులకు మల్టీపర్పస్ వర్కర్స్‌కు రూ. 15,600లు చెల్లించాలని జిఓ నం. 4 చెబుతుందని దాని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న కలెక్టరేట్ ముందు వంటావార్పు, ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని పంచాయతీల నుండి హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, బాలరాజు, సతీష్, రఘు, ఖాజా, నాగరాజు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు..



**ధన్వాడ,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలోని గునుముక్ల గ్రామానికి చెందిన ప్రవీణ్‌రెడ్డి క్రీడా కారులను తనవంతు సహకారం చేస్తు క్రీడాకారులను ప్రోత్స హిస్తు న్నాడు. శుక్రవారం మంత్రోనిపల్లి గ్రామానికి చెందిన 40మంది క్రీడాకారులకు క్రీడా దుస్తువు లను పంపిణిచేశారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉదేశించి ప్రవీణ్ రెడ్డిమాట్లాడుతూ భవిషత్‌లో కూడా తనవంతు సహాయం ఎప్పుడు వుంటుందని తెలిపారు. ఈసందర్భంగా మంత్రోనిపల్లిగ్రామస్తులు ప్రవీణ్‌రెడ్డి ని కొనియా డారు. ఇట్టి కార్యక్రమంలో బీజేవైయం మండల అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, కృష్ణయ్య, మోహన్‌రడ్డి, రవికుమార్, రాఘవేందర్ గౌడ్, శేఖర్, రాజు, రవితేజ, వంశీ, ప్రసాద్ , సతీష్ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్ల పత్రాలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్



**భూత్పూర్,సెప్టెంబర్2, ప్రభాతవార్త:** అధికార పార్టీ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్ శుక్రవారం భూత్పూర్ మండ లంలోని భట్టుపల్లిలో ప్రభుత ్వం మంజూరు చేసిన ఆసరా పెన్షన్ల పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయలేని పనులు తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజ లకు మేలు చేసే వ్యక్తులు, పార్టీలను ప్రజలు విస్మరించరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్తూరు నారా యణగౌడ్,వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్‌తో పాటు గ్రామ సర్పంచి అంజనేయులు నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,మేకల సత్యనారాయణ, గడ్డం రాములు పాల్గొన్నారు.

## అర్హులందరికి ఆసరా పింఛన్లు : ఎమ్మెల్యే ఆల



**చిన్నచింతకుంట,సెప్టెంబర్2 ప్రభాతవార్త:** సొంత స్థలాల్లోనే రెండు పడకల గదుల ఇల్లు నిర్మిం చుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం త ్వరలోనే ఆర్థిక సహాయం అందజేస్తుందని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సంత బజారులో కొత్తగా మండలానికి ఒక్కవేయి ఆరు ఆసరా పెన్షన్లు లబి ్దదారులకు ధృవపత్రాలను పంపిణీ చేసేందుకు వచ్చిన ఆయన మాట్లాడుతూ అర్హులందరికి ఖచ్చితంగా ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తామని అది మా బాధ్యత అని ప్రజల సంక్షేమమే మా లక్ష్యమని సంక్షేమ పథకాలు చేపట్టిన ముందుచూపు ఉన్న నాయకుడు మన కెసిఆర్ అని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మండలంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగు తున్నాయని, మంచి చేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఉండాలని ప్రభుత్వ పథకాలు లబ్దిపొందే వారు కెసిఆర్ వెంట నడవాలని ప్రజలు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ప్రతిపక్షాల నాయకులపై విరుచు కుపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని, పేద ప్రజలపై మీకు ప్రేమ లేదని రైతు భీమా చేసింది ఒక్క కెసిఆర్ అని కాంగ్రెస్ నాయకులపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులపై మాట్లా డుతూ కులం, మతం తప్ప మంచి ఆలోచనలు బిజెపి లేవా అని ప్రజలకు ఏం చేస్తారో చెప్పమంటే చెప్పే దమ్ము లేదని ఈ సందర్భంగా అన్నారు. ఈసందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతుభీమా, లబ్దిదారులు ఆరుగురికి ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చెక్కులను, 39 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటిసి వటెట ం రాము రాజేశ్వరి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మోహన్‌గౌడ్, మండల ఎంపిడిఓ శ్రీనివా స్‌రెడ్డి, తహసిల్దార్ సువర్ణరాజు, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు కోటరాము, ఎంపిటిసిలు ఉషారాణి ప్రేమ్ కుమార్, ఫారుఖ్, గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మణ్, రైతు సమన్వయ కమిటి జిల్లా నాయకులు కరుణాకర్‌రెడ్డి, కురుమూర్తి, దేవస్థానం చైర్మన్ ప్రతాపరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు లంకాల రాఘవేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే టిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం

**తెల్కపల్లి,సెప్టెంబర్2 ప్రభాతవార్త:** గ్రామాల స్వచ్ఛత, అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో పని చేస్తున్నదని నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి బంగారయ్య, తెల్కపల్లి ఎంపిపి కొమ్ము మధులు అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో రూ. 15 లక్షలతో గ్రామంలో అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డంపల్లి గ్రామ అభివృద్ధి కోసం జిల్లా పరిషత్ నిధుల నుండి రూ. 5 లక్షలు మండల పరిషత్ నిధుల నుండి రూ. 10 లక్షలను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మంజూరు చేయించారని వారి ఆదేశానుసారం గ్రామంలో నూతన సిసి రోడ్డు పనులను ఎంపిపి కొమ్ము మధుతో కలిసి ప్రారంభించినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు ఈసందర్భంగా కోరారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గడ్డంపల్లి గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు మాధవరెడ్డి, సర్పంచ్ కొమ్ము లక్ష్మయ్య, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ ఎం. యాదయ్య, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు, డైరెక్టర్ రాము, గ్రామ తెరాస అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, గణేష్, చంద్రయ్య, వార్డు సభ్యులు ఖాసిం, ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కిరాయిల కుంభకోణంతో సంబంధం ఉన్న నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**వనపర్తి టౌన్,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ)షాపింగ్ కాంప్లెక్స్ లో అడ్వాన్సులు, కిరాయిలకు సంబంధించిన కుంభకోణంపై నాబార్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో పొట్టి శ్రీరాములు చౌరస్తాలో నిర్మితమైన జిల్లా సహకార బ్యాంక్ కి అనుబంధగా నిర్మితమైన 22 దుకాణాల షాపింగ్ కాంప్లెక్స్‌లో జరిగిన అక్రమాలపై నాబార్డు అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది తెలిపారు. 1400 మంది విద్యార్థుల బలిదానంతో పోరాడి సాధించుకున్న తెలంగాణలో జిల్లా కేంద్రంలోని నడిబొడ్డున నిర్మితమైన డీసీసీబీ బ్యాంకు ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నాబార్డు నిబంధనలకు వ్యతిరేకంగా కిరాయిలకు ఇవ్వడం జరిగిందని డీసీసీబీ బ్యాంకు ఆవరణలో బ్యాంకు అవసరాలకు లేదా మహిళా స్వయం సమృద్ధి సంఘాల కార్యకలాపాలకు లేదా ఏటీఎం లకు వినియోగించుకోవచ్చునని డీసీసీబీ బ్యాంకు కాంప్లెక్స్‌లో ఎలాం టి కిరాయిలకు షాపులు ఇవ్వడం జరగరాదని తెలియజేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నాబార్డు నిబంధలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న డీసీసీబీ బ్యాంకు నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ షాపులో కిరాయి బ్యాంకు అకౌంట్ లో జమ కాకుండా అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తుందని వనపర్తి ఎమ్మెల్యే స్థానిక మంత్రి నిరంజన్ రెడ్డి కి తెలియకుండా ఈ కుంభకోణం జరిగిందని తెలుసుకోవడానికి అవకాశం లేదని జిల్లా సహకార బ్యాంకు అడ్వా న్సు కిరాయిల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడిన అధికార పార్టీ నాయకుల పై తగు విచారణ జరిపించి ప్రభుత్వ పరంగా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్థానిక వ్యవసా య శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒత్తిడికి తలొగ్గి డీసీసీబీ లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోకపోతే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉమ్మడి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ, ప్రాంతీ య అధికారి ఆఫీసులో ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. స్థానిక మంత్రి అక్రమార్కులను గుర్తించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో దశల వారీగా ఉద్యమాలు కొనసాగిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, జిల్లా కార్యదర్శి పరుశురాం, పట్టణ అధ్యక్షుడు బోయాల రామ్మోహన్, యువ మోర్చ పట్టణ అధ్యక్షుడు గజరాజుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఆసుపత్రి ఎదుట ధర్నా

**నాగర్‌కర్నూల్,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డులకు, స్వీపర్లకు నాలుగు నెలలుగా, దోబీలకు 9 నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో దాదాపు 36 మంది కాంట్రాక్టు పద్దతిన పని చేస్తున్న కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లిం చకుండా కాంట్రాక్టర్ బిల్లు కాలేదనే నెపంతో వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. 330 పడకల ఆసుపత్రిలో కేవలం 36 మంది మాత్రమే పని చేస్తున్న వారి శ్రమను గుర్తించకపోవడం దారుణమైన చర్యని అన్నారు.అందులో భాగంగా వేలకోట్ల రూపాయలు వైద్య రంగానికి ఖర్చుపెడుతున్న రాష్ట్ర ప్రభు త్వం నాగర్‌కర్నూల్ జనరల్ ఆసుపత్రిలో కనీసం వేతనాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందంటే కాంట్రా క్టర్ నిర్లక్ష్యమేనని అన్నారు.అధునాతన హంగులతో నిర్మించిన జనరల్‌ఆసుపత్రిలో 56 మంది సిబ్బంది ఉండా ల్సిన చోట కేవలం36 మందిని మాత్రమే నియమించికాంట్రాక్టర్ వారిశ్రమను దోచుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని జీతాలు ఇవ్వని కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలమణి, కృష్ణవేణి, రాధ,భాగ్యమ్మ,వెంకటేష్, గిరి,శేఖర్, నిరంజన్, కృష్ణయ్య, వెంకటయ్య, బాలయ్య, నారాయణ పాల్గొన్నారు.

## 40వ రోజుకు చేరుకున్న వీఆర్ఏల సమ్మె



**పెద్దమందడి, సెప్టెంబర్ 2 ప్రభాత వార్త:** వీఆర్ఏలు తమ సమస్యలు పరిష్కరించాలని చేపడు తున్న నిరవధిక సమ్మె 40వ రోజుకు చేరుతుంది. ఈ సందర్భంగా శుక్ర వారం పెద్దమందడి మండల మని గిల్ల గ్రామానికి చెందిన పంచాయితీ కార్యదర్శి, పంచాయితీ కార్యదర్శి పంచాయతీ కార్యదర్శిల జిల్లా నాయకుడు కృష్ణ నాయక్, మండల కేంద్రంలో చేపడుతున్న వీఆర్ఏ ల నిరవధికసమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏ ల న్యాయమైన కోరికను రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో నాగేంద్రం, అశోక్, శశికళ, భాగ్యమ్మ, శ్రీను, ఆంజనేయులు తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

# పాలసీదారులు చెల్లించే డబ్బుపై జీఎస్‌టీ ఎత్తివేయాలి

- **పాలసీదారులకు ఇచ్చే లోన్‌పై వడ్డీ రేటు తగ్గించాలి**
- **వనపర్తి బ్రాంచ్ లీయాపీ అధ్యక్షుడు ఎ.మన్నెం**

**కొత్తకోట,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఇండియాలోనే నెంబర్ వన్ గా ఉన్న ఎల్ఐసీ సంస్థలో ఐఆర్‌డీఏఐ, ఏజెంట్లకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని, అడ్వాన్స్‌పై వడ్డీ రేట్లను తగ్గించాలని, ఐదు ఏళ్లు పైబడిన ల్యాప్స్ అయిన పాలసీలను బ్రాంచ్ ఆఫీసులోనే పున ద్ధరించాలని వనపర్తి బ్రాంచ్ లీయాపీ అధ్యక్షుడు ఎ.మన్నెం అన్నారు. శుక్రవారం ఆల్ ఇండియా పిలుపు హైదరాబాద్ డివిజన్ పిలుపు మేరకు 2వ రోజు బ్రాంచ్ ఆఫీసు ముందు శాంతియుత ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్రాంచ్ లీయాపీ అధ్యక్షుడు మన్నెం మాట్లాడుతూ ఇండియాలోనే నెంబర్ వన్ గా ఉన్న ఎల్ఐసీ, ఐఆర్ డీఏఐ వాళ్లు ఎల్ఐసీ ఏజెంట్ల పై కక్ష పూరితమైన నిరణయాలు తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తు న్నారని అన్నారు. ఎల్ఐసీ పాలసీదారుల పాలసీలపై బోనస్ రేట్లు పెంచాలని ఏజెంట్లు కమిషన్ తగ్గించాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, కస్టమర్ పాలసీ లోన్ లో వడ్డీరేట్లను తగ్గించాలని, ప్రతి ఏజెంట్‌కు గ్రూప్ మెడిక్లెయిన్ ను పెంచాలని కోరారు. పాలసీ దారులు కష్టపడి 16 నుండి 20 సంవత్సరాలు ఎల్ఐసీ కి కట్టిన డబ్బులు, మెచ్యూరిటీ విషయంలో పాలసీ దారునికి సరైన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న వనపర్తి బ్రాంచ్ లియాపీ అధ్యక్షుడు మన్యెం

ఏజెంట్ల హక్కులు పాలసీ దారుల కోసం ఎల్ఐసీ వారోత్స వాలు ఏడు రోజులు నిర్వహిస్తున్న వారోత్సవాలను పూర్తిగా బహిష్కరించి శాంతి మార్గంలో నిరసన తెలిపారు. డి. నారాయణ, లియాపీ నాయకులు మాట్లాడుతూ పాలసీదారులకు బోనస్ రేటు పెంచా లని, పాలసీదారులకు లోన్ తీసుకున్న వారికి వడ్డీ రేటు తగ్గిం చాలని ఐదు సంవత్సరాల పాలసీలు పైబడిన ఉన్న వారిని పాలసీ లను డ్రాంచన ఆఫీసులోనే పునరుద్దరించాలని, జీఎస్టీ ని ఎత్తివ ేయాలని పాలసీదారులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఏజెంట్లకు రావాల్సిన అన్ని రకాల సదుపాయాలు కల్పిం చాలని గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలని మెడిక్లెయిన్ సదుపాయాన్ని అందరికి కల్పించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ అందరికి పెంచాలని డిమాండ్ చేశారు. ఏజెంట్లు ఎంతో కాలంగా పని చేస్తున్న సంద ర్భంలో వారికి గ్రావిజిట్ కూడా పెంచాలని డిమాండ్ చేశారు. రోజు నిత్య నిరంతరం పాలసీదారులకు సేవ చేస్తూ ప్రజల మధ్య తిరు గుతున్న ఏజెంట్లకు అన్యాయం చేస్తే సహించే ముచ్చటనే లేదని ఏజెంట్లను కాపాడాల్సిన బాధ్యత ఐఆర్డీఏఐ దేనని అన్నారు. ఏజెం ట్ల వృత్తి చాలా పవిత్రమైనదని ఎన్నో వేల కుటుంబాలకు అండగా నిలిచిందని, ఎల్ఐసీ ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పాలసీదారులకు, ఏజెంట్లకు రావాల్సిన హక్కుల కోసం తప్పకుండా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్లి హక్కులు సాధించు కుంటామని శాంతి మార్గంలో సన్మార్గంలో గాంధేయ మార్గంలో తప్పకుండా ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో హైదకాబాద్ డివిజన్ జాయింట్ సెక్రటరీ డి.సత్యనారాయణ గౌడ్, ఏజెంట్ల వెల్ఫేర్ మెంబర్ జీ.శ్యాం సుందర్ గౌడ్, డివిజన్ ఈసీ మెంబర్ కె.కృష్ణయ్య, బ్రాంచ్ జనరల్ సెక్రటరీ ఎస్.కృష్ణ, కోశాధికారి పి.నరసింహ స్వామి, బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.నరేందర్ రెడ్డి,ఎన్ రుద్ర రెడ్డి, శజవన్న, శివరాజ్, బాలీశ్వర్ రెడ్డి, ఎం సాయి రెడ్డి, పి.కృష్ణయ్య శెట్టి, నిరంజన్, సురేష్, ఆర్‌జే ప్రభాకర్, నక్క కృష్ణయ్య, నారోతమ రెడ్డి తిరుపతయ్య, మంతప్ప, నాగన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పదవికే వన్నెతెచ్చిన వ్యక్తి రాజశేఖర్‌రెడ్డి

**-వైఎస్ఆర్ మరణించినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు: వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



**అచ్చంపేట,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసి ఉమ్మడి ఆంధ్రప్రదే శ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన దివంగత నేత వైఎస్ రాజశేఖ ర్‌రెడ్డి మరణం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని లోటని ముఖ్యమంత్రి పదవికి వన్నెతెచ్చిన వ్యక్తి రాజశేఖర్‌రెడ్డి అని, అహర్నిశలు ప్రజల కోసం, ప్రజల బాగుకోసం, ప్రజా సంక్షే మమే ధ్యేయంగాపని చేసిన వ్యక్తి రాజశేఖర్‌రెడ్డి అని, వైఎస్సార్ తెలంగాణపార్టీ అధ్యక్షురాలువైఎస్ షర్మిల అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మహాప్రస్థానం పాదయాత్ర 1800 కి.మీ ముగించుకుని బల్మూరు మండలం మీదుగా శుక్రవారం అచ్చంపేట పట్టణానికి చేరుకున్న మహాప్ర స్థానం పాదయాత్రకు అచ్చంపేట ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్‌షోలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన జరుగు తుందని అది అవినీతిమయంగా మారిందని ఆరోపించారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, రైతుల పంట నష్టపరిహారం లాంటి సంక్షేమ పథకాలను గాలికొదిలేసి ప్రజా సంక్షేమాని ్న గాలికొ దిలేశారని అన్నారు. ఎనిమిదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఏం సాధించారని గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులనే నేటికి పూర్తి చేయలేదని నల్లమల అడవి ప్రాంతంలో ఉన్న ఈ అచ్చంపేట ప్రాంతానికి ఒక్క ప్రాజె క్టునైనా నిర్మించారా అని ప్రశ్నించారు. ఇక్కడ ఉన్న స్థానిక ఎమ్మెల్యే ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలు చేస్తూ దళితులపై దాడులు చేస్తున్నారని, ఇలాంటి దాడులను ప్రజలు తిప్పి కొట్టా లని పిలుపునిచ్చారు. కెసిఆర్ ఎనిమిదేళ్లుగా రాష్ట్రాన్ని పాలించి ఇప్పుడు దేశాన్ని ఉద్దరిస్తానంటూ కేంద్రంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లి ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి బతిమాలు కుంటున్నాడని అన్నారు. దేశ రాజకీయాల్లో చక్రం చెప్పుతా నంటూ ప్రగల్భాలు పలుకుతున్నాడు. వచ్చే ఎన్నికల్లో పొరపా టుగా టిఆర్ఎస్‌ను గెలిపిస్తే ఇంకా దౌర్జన్యాలు ఎక్కువ అవుతాయని ఎన్నికల్లో పొరపాటుగా టిఆర్ఎస్‌ను గెలిపిస్తే ఇంకా దౌర్జన్యాలు ఎక్కువవుతాయని ఎన్నికల్లో ఓటు హక్కు ను ఆయుధంగా ప్రజలు వినియోగించుకోవాలని డబ్బులు మనం ఓటును అమ్ముకుంటే వారికి ఎప్పుడూ లొంగి బతకాల్సి వస్తుందని, ఒకవేళ అక్రమార్కులు అధికార పార్టీ నేతలు డబ్బులు ఇస్తే తీసుకోండి కానీ ఓటు మాత్రం వేయకండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓటువేసే ముందు ఆ వ్యక్తి చరిత్రను తెలుసుకుని మంచి వ్యక్తులను ఎన్నుకుంటే ప్రజాస్వామ్యం కాపాడిన వారమవుతామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజా సంక్షేమాన్ని మరిచి ముఖ్యమంత్రి అడుగులకు మడుగులొ త్తుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో అమలుపరిచిన సంక్షేమ పథకాలకు పేరు మార్చిఅ మలు చేస్తున్నాడని అన్నారు. కళ్యాణలక్ష్మి కింద ఇచ్చేలక్ష రూపాయలతోనే వారుడబ్బులు ఇస్తేనే మనం ఆడపిల్ల లకు పెళ్లిళ్లు చేస్తున్నామా అని ప్రశ్నించారు. వైఎస్ రాజశే ఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉచిత విద్యుత్, ఉచిత విద్య, ఉచిత వైద్యం, పంట రుణమాఫీ, ఒక్క రూపా యలుకిలో బియ్యం,108, 104 అంబులెన్స్‌లు, మహిళలకు పావలా వడ్డీ రుణాలు,వంటి సంక్షేమ పథకాలు ఎన్నో అమలు చేసి చిన్నపిల్లల గుండెఆపరేషన్ ఉచితంగా చేయాలని తలచిన ముఖ్యమంత్రి వైఎస్ రాజవేఖర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఇంఛార్జి దండుసిరి నాయకుడు కొండూరు చంద్రశేఖర్ ఉన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** జిల్లా గౌడ సం ఘం అధ్యక్షులు పలుస శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మండల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణానికి చెందిన గతంలో గీత కార్మిక వృత్తి పని చేస్తూ ఆర్థికంగా ఇళ్ల గడవకపోవడంతో లారీ డ్రైవింగ్ చేస్తున్న వెంకటయ్య గౌడ్ కు లారీ ప్రమాదంలో కాలు విరిఇపోవడం జరిగింది. అతనికి ఆర్థిక భారంతో వ్యవసాయ భూమి లేక కుటుంబ ఆరిక్ష భారం తో వెంకటయ్యగౌడ్ కుటుంబం చిన్నభిన్నం కావడం జరి గిందని రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వెంకటయ్య గౌడ్ కు జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ.50 వేలు ఒక క్వింటాలు బియ్యం సహాయం చేసి ఆర్థిక ఆదుకున్నారు. ఇదే ప్రాంతానికి చెందిన గత రెండు నెలల క్రితం వనపర్తి తిరుమతయ్య గుట్ట దగ్గర ఆక్సిడెంట్ అయిన వెంకటయ్య గౌడ్ రూ.10 వేల , లక్ష్మిదేవమ్మకు రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారని తెలిపారు. అడిగిన వెంటనే ఆ రోజు గౌడ పెద్దలు బునాదిపురం నరేందర్ గౌడ్ ఫోన్ పే ద్వారా రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. నాటెల్లి బాలగౌడ్ రూ.5వేలు సహాయం, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్‌రూ.5వేలు, మనిగిల్ల నరసింహ గౌడ్ రూ.4వేలు అక్కి శ్రీనివాస్‌గౌడ్ రూ.2 వేలు,జిల్లా ఉపాధ్యక్షుడు భగవంతు గౌడ్ 50 కిలోల బియ్యం సహాయం చేసి మానవత్వం చాటు కున్నారని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.జ గౌడ సంఘం తరుపున వెంకటయ్య గౌడ్ కు వైద్యం కోసం అయ్యే ఖర్చులు చూసుకుంటామని భరోసా ఇచ్చారు. అలాగే మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసు కెళికల తక్షణమే ఎల్‌ఓసీ ఇచ్చే విధంగా ఆపరేషన్ కు ఖర్చులు మంత్రి దృష్టికి తీసుకెళ్తామని విజ్ఞప్తి చేశారు. పెబ్బేరు మండల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వ హించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ అక్కి సుశీల గౌడ్, జిల్లాగౌడ్ సంఘంఉపాధ్యక్షుడు భగవంతుగౌడ్, వెంక టేష్ గౌడ్, సంగమేశ్వరుడు, రాఘవేందర్ గౌడ్, రవీందర్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేందర్ గౌడ్, స్టేట్ ఆర్గనైజ్ సెక్రటరీ నరేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పులాజాల బాలరాజు గౌడ్, మీడియా కన్వీనర్ పురేందర్ గౌడ్, వనపర్తి పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడువినోద్ గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు మేఘనాథ్ గౌడ్, అయ్యవారిపల్లి సర్పంచ్ ప్రభాకర్ గౌడ్, విక్రం గౌడ్, శ్రీరంగాపురం అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, శ్రీరంగాపురం మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ గౌడ్, బసవరాజు గౌడ్, సాయిగౌడ్, శ్రీనివాస్ గౌడ్, మోహన్ గౌడ్, పెబ్బేరు కౌన్సిలర్ పార్వతి గౌడ్, మహిళా అధ్యక్షురాలుజ్యోతిగౌడ్, పాల్గొన్నారు.



వెంకటయ్య గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

## మన ఊరు మనబడి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**-నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ మనుచౌదరి**

**నాగర్‌కర్నూల్ రూరల్,సెప్టెంబర్2 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ మనుచౌదరి, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించి చారు. ప్రతి మండలానికి 2 పాఠశాలల చొప్పున 40 పాఠ శాలల నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, దసరా నాటికి 40 పాఠశాలలు ప్రారంభించేందుకు పనుల్లో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మన ఊరు మనబడి నిర్మాణ పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంజనీ రింగ్, విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి నిర్మాణ పనులకు జిల్లాకు మరో మూడు కోట్ల రూపా యలు విడుదలయ్యాయని, నిర్మాణ పనుల పురోగతి వారిగా నిధులు విడుదల చేస్తామని తెలిపారు. మొదటి విడతలో 290 పాఠశాలలుఎంపిక కాగా అందులో 66 పాఠశాలల్లో 30 లక్షలకు పైగా నిధులు ఖర్చు చేయాల్సిన పాఠశాలలకు వెంటనే ఆన్‌లైన్ టెండర్లను పిలవాలని ఆదేశించారు. 170 పాఠశాలల్లో పనులు ప్రారంభమయ్యాయన్నారు. ప్రారంభమైన పనులను వెంటనే పూర్తి చేసేలా ప్రతి మండలానికి రూ. 10 లక్షల చొప్పున టార్గెట్ విధించారు. పనుల వారిగా ఏం బుక్‌లను సబ్మిట్ చేసి ఆన్‌లైన్ జనరేట్ చేసిన వారికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. గతంలో విడుదల చేసిన రూ.2 కోట్ల నిధుల పనులఎంబుక్‌ల రికార్డుల వారిగా 54 లక్షల రూపా యల పనులవివరాలను ఆన్‌లైన్‌లో పొందు పరచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఎం బుక్‌లో రికార్డులను ఈనెల పదో తేదీలోగా పూర్తి చేయా లని ఆదేశించారు. మన ఊరు మనబడికి నిధుల కొరత లేదని పనులను వేగంచేయాలని ఆదేశించారు.త్వరితగతిన పాఠశాల లో చేపడుతున్న పనుల ఇన్‌పుట్ డాటాఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్‌అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులు చేపట్టి న పనులు వేగవంతం అయ్యే దిశగాఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులతో కోఆర్డినేట్ చేసుకోవాలనిఅదనపు కలెక్టర్ తెలి పారు. ఇంకాపనులు ప్రారంభంకాని పాఠశా లల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. సమా వేశంలో డీఈఓ గోవిం దరాజులు, ఈఈపిఆర్ దామోదర్‌రావు, ఈఈ ఇడబ్ల్యు ఐడిసి రామచంద్రరావు,ఆర్‌అండ్‌బి ఈఈభాస్కర్‌రావు, డిప్యూ టి ఇంజనీర్లురమాదేవి,దుర్గాప్రసాద్, ప్రతాప్,సెక్టోరల్ అధికారి వెంకటయ్య, ఈడిఎం నరేష్, టెక్నికల్‌సిబ్బందిరఘు, పవన్, మండలవిద్యాధికారులు,ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## వినాయకుడికి వినతి

**ఉట్కూర్,సెప్టెంబర్2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్ర వారం విఆర్ఎల 40వ రోజు సమ్మెలో భాగంగా వినాయకుడికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎలకు పేస్కేల్ అమలు చేయాలని విఘ్నేశ్వరున్ని కోరుకున్నామని విఆర్ఎలు తెలిపారు.అర్హులైన విఆర్ఎలకు పదోన్నతులు ఇస్తా మని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం నేటివరకు ఇవ్వడం లేదని, 55 సంవత్సరాలు పైబడిన విఆర్ఎలకు వారి కుటుంబంలో వార సత్వ ఉద్యోగాలు ఇవ్వాలనిజిల్లా జెఏసి ఛైర్మన్‌రాజప్ప డిమాం డ్ చేశారు.జిల్లా జెఏసి ఛైర్మన్ రాజప్ప, మండల జెఏసిఛైర్మన్ శ్రీనివాస్,భీంరావు,అశోక్,వెంకటయ్య,తిరుపతి,గణేష్, శంకర్, గోవిందు,అంజి,జ్యోతి, రేణుక, అనిత, బనమ్మ, పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను వేరు చేయాలి

**ఖిల్లాఘనపురం,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మానాజీపేట, ఆముదంబండ తాండ,కర్ణెతాండాలలో శుక్రవారం ఓడీఎఫ్‌లో భాగంఆ జడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిపొడి చెత్తను వేరు చేసి గ్రామ పంచాయితీ సిబ్బం దికి ఇవ్వాలని అన్నారు. శానిటేషన్ పై ప్రతి ఒక్కరు శ్రద్ద వహించాలని సూచించారు. గ్రామాల్లోని మరుగుదొడ్లను కుటుంబ సభ్యులు వినియోగిం చుకోవాలని అన్నారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా గ్రామాలను అభివృద్ది పథంలో నిలపడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని గుర్తు చేశారు. మరుగుదొడ్ల వినియోగం తో గ్రామాల్లో విష జ్వరాలను దూరం చేయవచ్చని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులను అరిక ట్టాలని అన్నారు.గ్రామాల్లో రోడ్ల పై చెత్తా చెదారం వేయరాదని అన్నారు. ప్రతి గ్రామానికి చెత్తను సేకరించడానికి ట్రాక్టర్ సదుపాయం కల్పించామని గుర్తు చేశారు. గ్రామంలో ఉండే పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రతను పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట ఎంపీడీఓ హుస్సేనప్ప, ఏపీఓ నరేందర్, ఏపీఎం సావిత్రమ్మ, ఏపీఓ సత్యనారయణ, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

**గద్వాల సెప్టెంబర్2 ప్రభాతవార్త :** పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరే యువ నాయకుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి జన్మదినం సందర్బంగా జోగులాంబ గద్వాల జిల్లా కాక వనపర్తి, మహబూబ్, కర్ణాటక, ఆంధ్ర తదితర ప్రాంతాల అభిమానులు, కార్యకర్తలు గడ్డం కృష్ణారెడ్డికి జన్మదిన అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈసందర్బంగా వార్త దినపత్రిక సీనియర్ జర్నలిస్టు వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టు ముకుందరావు, మాటివి కృష్ణ, గడ్డం కృష్ణారెడ్డికి పూల మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గడ్డం సాయిబన్నకు ఘననివాళులు

**మక్తల్,సెప్టెంబర్2 ప్రభాతవార్త:** దివంగత మున్సిపల్ ఛైర్మన్ గడ్డం సాయిబన్న 20వ వర్ధంతి సందర్బంగా చౌక్‌బజార్ సత్యనారాయణ చౌ స్తాలో ముదిరాజ్ సంఘం ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో గడ్డం సాయిబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం డివిజన్ కన్వీనర్ కాకర్ల భీమయ్య, ఓంప్రకాష్, కొనంగేరి హన్మంతు, గోవిందు, గేరి లక్ష్మణ్, సంజీవ్, ప్రకాష్, మిర్చి వెంకటయ్య, గడ్డం వినోద్, గడ్డం వెంకటేష్, కార్తీక్, వెంకట్రాములు, మన్నెరామకృష్ణ, అశోక్, నక్కహరి, నారాయణ, పాండు పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే

**అచ్చంపేట,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సంద ర్శించి కళాశాలలో చదువుతున్న బాలికలను సన్మానించారు. అనంతరం కళాశాల గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవాలని, మంచి మార్కులతో ర్యాంకులు సాధించి నల్లమల ప్రాంతాన్ని ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా బాలికలు కృషి చేయాలని, వారికి ప్రోత్సాహం ఎప్పటికి ఉంటుందని అన్నారు. భవి ష్యత్తులో అచ్చంపేట నియోజకవర్గం విద్యార్థులు అన్ని రంగాలలో ముం దుండాలని అందుకునా సహాయ సహకారాలుఎప్పటికి ఉంటాయని అన్నా రు.కార్యక్రమంలో కళాశాలప్రిన్సిపల్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా, బుక్ ర్యాక్ వితరణ

**కృష్ణ,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** కృష్ణ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2021-22 విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు చదివిన పాఠశాలకు శుక్రవారం బీరువా, పుస్తకాలను పెట్టే ర్యాక్‌ను కానుకగా బహూకరించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయ బృందం నాగరాజు, షాహిన్, రంగారావు, రేణుకాదేవి, గోపాల్,నరేష్, సిఆర్పీరమేష్, పూర్వ విద్యార్థులు సురేఖ, కవిత, మంజుల, లక్ష్మి, మానస, మారుతి, తిమ్మప్ప, గంగాధర్, అంజి, సయ్యద్, శృతి, భారణ విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కోయిల్‌కొండ,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్య శాఖాధికారి డా. మధుసూదన్‌గౌడ్ సూచించారు. శుక్రవారం మండలంలోని కానాయపల్లి గ్రామంలో గ్రామసర్పంచ్ నాగన్న ఆధ్వర్యంలో నిర్వహించిన పశువైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పశువైద్య శిబిరంలో పశువులకు అన్ని రకాల వ్యాధులకు వైద్య చికిత్సలు అందించడం జరిగిందన్నారు. కృత్రిమ గర్భదారణ చేసిన పశువులకు చూడి పరీక్షలు చేయడం జరిగిందన్నారు. మూగజీవాలైన పశువుల పట్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ నాగన్న మాట్లాడుతూ పశువైద్యాధికారులు గ్రామీణ ప్రాంతాలకు చేరుకుని మూగజీవాలకు సేవలం దించడం అభినందనీయమన్నారు. పశువులకు మంచి పోషకాహారాన్ని అందించాలని సర్పంచ్ రైతులకు సూచించారు. మండల పశువైద్య శాఖా ధికారి డా. రేవంత్ మాట్లాడుతూ పశువులు ఎదకు వస్తే సకాలంలో రైతులు గుర్తించి సంబంధిత అధికారులను సంప్రదించాలన్నారు. ప్రతి మూడు నెలలకోమారు పశువులకు నట్టల నివారణ మందులు వేయించి బలమైన ఆహారం అందించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు జయప్రద, శాముద్దిన్, ప్రశాంత్, అటెండర్ నయాం, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వాసుదేవ్, గోపాలమిత్రలు వెంకటనారాయణ, రామకృష్ణ, వెంకోజీ, రాములు తదితరులు పాల్గొన్నారు.

